Sri B. Sankarayya — మంత్రిగారు......(Interruption)

Deputy Speaker — I am not allowing you to speak any further. Please take your seat.

Sri K Malakondayya — ఉపాధ్యక్షా! నేను ఒక adjournment motion యిచ్చాను. దానిసంగతి ఏమయిందో తెలియలేదు.

Deputy Speaker :— మీరు యిచ్చిన adjournment motion allow చేసివుంటే నేను మిమ్ములనుగురించి మీరు మాట్లాడండి అని చెప్పేవాడినే. దానిని disallow చేశాను కాబట్టి మిమ్ములను పిలవలేదు.

Sri K Malakondayya :— మేము adjournment motions ఏవైనా యిస్తే వాటిని మీరు allow చేశారో లేదో ఏసంగతి మాకు తెలియడములేదు. దీనిమీద మీరు ఏమిచర్యతీసుకున్నది సభ్యులకు తెలియపరచవలసియున్నది. సభ్యులకు దానివిషయము చెప్పకపోతే, ఆమోషను యింకా వస్తుందనే ఉద్దేశ్యముతోనే ఉండే అవకాశము ఉన్నది. కాబట్టి మీరు తీసుకున్నచర్య ఏమిటో మాకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

Deputy Speaker :— ఒక గౌరవసభ్యుడు ఒక adjournment motion యిచ్చినప్పుడు అది urgent matter of public importance క్రిందకు రాకపోతే దాని విషయము ఆసభ్యునికి నా చేంబరులోనే చదివి వీలులేదని చెప్తాను. అందువల్ల దానిని మరల యీ House ముందుకు తీసుకురా నవసరములేదు.

Sri K. Krishna Rao :— సభ్యులు ఎవరైనా adjournment motion యిచ్చేటప్పుడు అవి చేంబరులోనే స్పీకరుగారు dispose of చేసేబదులు House ఎదుట చదివి అవి urgent matters of public importance క్రింద వచ్చునా రాదా అనేసంగతి House ఎదుటనే clarify చేయాలని అంటున్నాను.

Deputy Speaker :— Adjournment motion ను ప్రత్యేకంగా clarification కు తీసుకోవాలంటే ఆ motion యొక్క ప్రాశస్త్యాన్నిబట్టి అది urgent అవునా కాదా, matter of public importance అవునా కాదా అనేది విచారించవలసియుంటుంది. ఆ motion వాటిక్రిందకు రానిఎడల, యిక్కడ House ముందుకు అసలుతీసుకొనిరానక్కరనే లేదు. అన్ని conditions వుంటేనే అప్పుడు [clar]ify చేయవలసిన అవసరము వుంటుంది.

Sri K. Malakondayya :— నేను తెచ్చిన adjournment motion చాలా ముఖ్యమయింది అని నేను మీతో చెప్పాను. అందులో ముఖ్యంగా పోలీసువారు లాఠీచార్జీచేయడము జరిగి నప్పటికిని దానియొక్క importance ను consider చేయకుండా యీ motion ను allow చేయడములేదు. నేను ఎన్నిపర్యాయములు దానియొక్క importance ను గురించి చెప్పినప్పటికినీ మీరు పాటించలేదు. పైగా నా motion ను disallow చేశానని చెబుతున్నారు. ఈ విషయములో రూలింగు యివ్వాలి.

Sri B. Sankarayya —On a point of order, Sir, రివిన్యూమంత్రిగారు ఒక విచారణ కమిటీని వేసినట్లు తెలుస్తున్నది. వారు unobjectionable lands మీదకూడా penalties వేస్తున్నామని చెప్పారు. అంటే objections లేనివాటిమీద, గవర్నమెంటు గ్రాంటుచేసిన భూములమీదకూడ పదిరెట్లు, ఇరవైరెట్లు పెనాల్టీలు వేశారు, అందువల్ల దాని విషయములో కొన్నిసంగతులు తెలుసుకోవాలనే వుద్దేశ్యముతో point of information నేను raise చేస్తే దాన్నికూడా మీరు allow చేయడములేదు.

Deputy Speaker — ఇది point of order గా నాకేమీ తోచడము లేదు. విద్యాశాఖమంత్రిగారు యూనివర్శిటి బిల్లులోని 3 వ క్లాజులో ఒకటవ సబ్‌క్లాజును గురించి మాట్లాడవచ్చును.

GOVERNMENT BILLS

SRI VENKATESWARA UNIVERSITY BILL, 1954

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— ఉపాధ్యక్షా ! నేను యీ యూనివర్శిటీబిల్లులోని మూడవక్లాజు ఒకటవ సబుక్లాజును మూవ్ చేస్తూ, దాన్నిగురించి ఒక చిన్న సవరణ ప్రతిపాదించుచున్నాను. ఇప్పుడు దాన్నిగురించి చెబుతున్నాను. అదేమిటంటే......

I beg to move the following amendment:

"To clause 3(1) add the following proviso:

"Provided that affiliation of Colleges in the said districts to this University shall come into force only from the commencement of the academic year 1956;"

శ్రీ సుబ్బారెడ్డిగారి సవరణను అంగీకరించడం జరిగినందువల్ల ప్రస్తుతమునకు వెంకటేశ్వర విశ్వవిద్యాలయము Residential University గానే వుంటుంది. 1956 తరువాత మాత్రం అది Affiliating University గా అవుతుంది. ఈ అయిదు జిల్లాలలో ఉన్న కళాశాలలు దానికి అనుబంధింపబడుతాయి. అందువల్ల ప్రస్తుతముగా ఈ యూనివర్శిటీయొక్క Jurisdiction అంతాకూడా యీ [illegible] సవరణ ఉద్దేశింపబడినది.

31st May 1954]

Deputy Speaker —Clause 3 (1) గురించి యిప్పుడు discuss చేయాలి. దానికొరకే యిప్పుడు మంత్రిగారు amendment యిచ్చారు

Sri Pillalamarri Venkateswarlu — ఉపాధ్యక్షా! ప్రభుత్వము తీసుకొనివచ్చే amendments ను గురించి మాట్లాడటానికి నాకు అవకాశము యివ్వాలని కోరుతున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao — ఉపాధ్యక్షా! ప్రభుత్వము యీ బిల్లువిషయములో కొత్త amendments ఏమీ తీసుకొనిరాలేదు. General గా amendments కొన్ని అవసరమైనవి తేబడినవి. వాటినిగురించి మొన్న నేను చెప్పాను. అవి ఇప్పుడు table మీద పెట్టబడినవి.

Sri Pillalamarri Venkateswarlu:— ప్రభుత్వము కొన్ని amendments తెస్తున్నప్పుడు వాటి విషయములో మాకు టైము యివ్వకపోతే చిక్కులుపడుతాము. ప్రభుత్వము తెచ్చిన amendments యిప్పుడే మాచేతికి వచ్చినవి. అవి యిప్పుడు study చేస్తున్నాము.

Deputy Speaker :— ఇప్పుడు ప్రభుత్వము యిచ్చిన amendments లో చిక్కులు ఏమైనా వున్నవా?

Sri Pillalamarri Venkateswarlu — General procedure అనేది ఒకటి ఉంటున్నప్పుడు, దాన్ని follow కాకుండా, కొన్నిసవరణలు ప్రభుత్వమువారు తెస్తున్నారు. అటువంటప్పుడు మేముతెచ్చే amendments అన్నీగూడా allow చేయమని కోరుతున్నాను.

Sri B. Sankarayya — అధ్యక్షా! (Interruption)

Deputy Speaker — సభ్యులు ఏవరైనా ఎదైనావిషయము చెప్పదలచుకొన్నప్పుడు నా permission తీసుకొని, ఆ తరువాత మాట్లాడమని అన్నాను. మీరు ఎదైనా చెప్పదలచుకొంటే ఆవిధంగా సరి అయిన సమయంలో మాట్లాడండి.

Sri B. Sankarayya .— ఇప్పుడు ఆ సందర్భమువచ్చింది గనుక నన్ను మాట్లాడనివ్వండి. ఇప్పుడు నెల్లూరుతోగూడాచేర్చి అయిదుజిల్లాలు తిరుపతి విశ్వవిద్యాలయమునకు అనుబంధింపజేయటానికి ఒక amendment ప్రభుత్వము తీసుకొని వచ్చింది. దానివిషయములో మాట్లాడదలచుకున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah :— నేను యిచ్చిన amendment ఏమయినదండీ?

Deputy Speaker :— అదే చెబుతున్నానండి. మీరు సభాకార్యక్రమమును సరిగా నడవనివ్వడములేదుగదా! Amendment ను చదవమని శ్రీ గోపాలకృష్ణయ్యగారిని కోరుతున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah :— "There shall be constituted in and for the area comprising the Districts of Anantapur, Cuddapah, Kurnool and Chittoor." అని సవరణ. దానిని నేను ప్రతిపాదిస్తున్నాను

The amendment was duly seconded.

Deputy Speaker — "There shall be constituted in and for the area comprising the Districts of Anantapur, Cuddapah, Kurnool and Chittoor." అనేసవరణ ప్రతిపాదింపబడింది.

Sub-clause (1), లో "నెల్లూరు" ను omit చేయమని, ఆ amendment యొక్క భావము. అందుచేత, ఆ amendment ను House లో వోటుకు పెడుతున్నాను ఆ amendment కు అనుకూలురు 'yes' అని, ప్రతికూలురు 'no' అని చెప్పండి.

Sri K. Krishna Rao :— అధ్యక్షా! నెల్లూరు యికముందు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం area లో వుండాలా లేక, ఆంధ్రవిశ్వవిద్యాలయం area లో వుండాలా? అనేది ప్రశ్న. అది చాలా తీవ్రమైనసమస్య. ఇది డబ్బు వసూలు చేయడానికని చేస్తున్న పనిగాని నెల్లూరుకళాశాలలోవుండే విద్యార్థులయొక్క విజ్ఞానము ముందుకువెళ్లాలో వెనుకకు వెళ్లాలో అనేదికాదు పీరు అనుకొన్నవిషయం మన దురదృష్టవశాత్తు, విజ్ఞానము, కళ భవిష్యత్తు రాజకీయజూదగాండ్ర చేతుల్లోవున్నట్లు కనబడుతోంది ఏదోవిధంగా వారి కా అవకాశంవుంది. నెల్లూరులో యెక్కువమంది విద్యార్థులు...

Sri G. Latchanna :—On a point of order, Sir.

Sri K. Krishna Rao :— No sir, I am not going to yield.

Deputy Speaker :— It is a point of order. You must yield.

Sri G. Latchanna :— గౌరవనీయులైనసభ్యులు శాసనసభలో వుపన్యసించేటప్పుడు, రాజకీయమైన పని చేసేటటువంటివారంతా జూదగాండ్రనిచెప్పటం, అది పార్లమెంటరీభాషకాదు. ఇకముందైన అలాంటిపదములు వుపయోగించకూడదని, అందుకు మీరు ruling యివ్వాలని కోరుతున్నాను.

Deputy Speaker :— మీ point of order మరల చెప్పండి.

Sri G. Latchanna :— గౌరవనీయులైన సభ్యులు శాసనసభలో వుపన్యసించేటప్పుడు, రాజకీయమైన పనిచేసేటటువంటివారంతా జూదగాళ్లని మాట్లాడటము Parliamentary భాషకాదు. Parliamentary భాషకు విభిన్నమైన అలాంటి పదాలు వుపయోగించకుండుటకు మీరు ruling యివ్వాలని నేను కోరుతున్నాను.

Sri T. Nagi Reddi — Political gambling is a parliamentary word. [illegible] అర్థము.

31st May 1954]

Sri B. Krishnamurthy Rao — "రాజకీయజూదగాండ్రు" అనగా "political gamblers" అని శ్రీ నాగిరెడ్డిగారు చాలా చక్కగా ఉపయోగించారు. కాని వారు చాలా పొరపాటుపడ్డారు. రాజకీయవాదులు అని చెప్పడానికిన్నీ, రాజకీయ జూదగాండ్రు అని చెప్పడానికిన్నీ చాలా భేదంవుంది.

Sri K. Krishna Rao — కొంచెము వినటంలోకూడా పొరబాటుగా వింటున్నారు. నేను యేదైనా అర్థము యివ్వగలనుగాని, విజ్ఞానమునుమాత్రము యివ్వలేను అది చాలా పెద్దపని. అది నేను యివ్వలేను. ఈ సవరణవల్ల నెల్లూరు జిల్లా cultural గా progress అవుతుందా ? కొంతమంది రాజకీయవాదులచేతుల్లో యీ colleges యొక్క administration వుండటం దురదృష్టమని నేను చెపుతున్నాను. కాలేజీలలో విద్యార్థులు నేర్చుకొనవలసినది ఎంతో ఉంది. అక్కడ cultural development, కు సంబంధించినవి sciences మొదలైనవి యెన్నో subjects వున్నాయి వాటిని యేవిధంగా develop చేద్దామని చూడకుండా, యీనాడు మన రాజకీయనాయకులు విజ్ఞానంతో జూదంచేస్తూ న్నారుకాబట్టి నేను ఆ విధంగా చెప్పాను. అప్పుడు ఆ రాజకీయవాదులుపని జూదగాండ్రపని కాదా ? నేనూ జూదగాడినే. ఇంతవరకు నెల్లూరు ఆంధ్రాయూనివర్సిటీలో వుంటూ వచ్చింది. అంతకుముందు మద్రాస్ యూనివర్శిటీలో వుంటూవచ్చింది. ఈ రోజువరకూ కూడా నెల్లూరు ఆంధ్రజిల్లాలలో యెంతో అభివృద్ధిచెందిన జిల్లాగావుందని చెపుతున్నాను నెల్లూరుజిల్లాకు యింత ముఖ్యమైన ప్రాముఖ్యత వచ్చిందంటే East India Company నాటినుండి కొంతమంది Board of Revenue Officers సహాయంవల్లనైతేనేమి స్థానికప్రజల విరాళాలవల్లనైతేనేమి educational facilities వల్ల మా colleges యెక్కువ అభివృద్ధికావటం, మద్రాసుకుదగ్గరగా వుండబట్టి, యీ రోజువరకు మద్రాసు రాష్ట్రంలోగాని యిక్కడగాని, నెల్లూరు శాసనసభ్యులు అగ్రస్థానాలలో స్పీకరుగాగాని, మంత్రులుగా గాని వచ్చారంటే, వారిని మా నెల్లూరుజిల్లాయే supply చేసినదని చెప్పు తున్నాను. కొన్నికొన్ని educational సౌకర్యాలు, cultural సౌకర్యాలు నెల్లూరుజిల్లా వారు అనుభవిస్తున్నారు. కాని యివ్వాళ జరుగబోయేది యేమిటి ? ఈ విధంగా వున్నత స్థాయిలోకివస్తున్న నెల్లూరుజిల్లాను యితరజిల్లాలలోవుండేవారి వుద్దేశ్యంప్రకారం, యీ Colleges ను Tirupati University తో affiliate చేసిన, డబ్బు యెక్కువ వస్తుందనే వుద్దేశ్యంతో చేస్తున్నారు. మొన్న Veerasaiva College బళ్లారిలో పెట్టారు. వీరశైవకాలేజీ యెక్కువగా ముందుకువెళ్లలేకపోయింది. ఎక్కువమంది students వచ్చి, దానిలో join అవడానికి వీలులేకపోయింది. దానిని వదలిపెట్టడంతో, సామాన్య ప్రజానీకానికి, విద్యార్థులకు చాలా యిబ్బంది కల్గింది. వారు దానిని వదలిపెట్టి, రాయలసీమ కాలేజీలకు రావటం, examinations కు కూర్చోవటం జరిగింది. ఇప్పుడు రాయలసీమ జిల్లాలలో ప్రత్యేకంగా University ని అక్కడవుండే students కు విద్యాసౌకర్యాలు చేకూర్చుటకు పెట్టవలసివచ్చింది.

నేను అనంతపురం వెళ్ళినప్పుడు చాలా విచిత్రమైనవిషయం నాకు తెలిసింది. అక్కడ ఉన్న college deficit budget లో పనిచేస్తున్నదని. పాత క్యాలండర్లు students కు సప్లయిచేసి డబ్బు లాగుకున్నారని తెలిసింది. ఈ నాడు యూనివర్శిటీ లన్నీకూడా బ్రహ్మాండమైన వైజ్ఞానికకేంద్రాలని అనుకుంటున్నారేకాని, ఏవిధంగా అవన్నీ నడుస్తున్నాయనేదిమాత్రం మనం చూచుకోవాలి. రెండేళ్లవరకూ అన్ని జిల్లాలలోని కాలేజీలకు ఆంధ్రా యూనివర్శిటీలోనే పెడతాం అని చెపుతున్నారు. అటువంటప్పుడు రేపటినుంచే ఆంధ్రాయూనివర్శిటీవాళ్లకు మామీద ఏవిధమైన మోజు ఉండదు. రెండు సంవత్సరాలే కదా తరువాత వాళ్లు ఎలాగూపోతారని అంటారు. మాకు తగిన కోర్సులు అక్కడ తిరుపతిలో ఉంటాయా అంటే అక్కడ ఏమీ ఉండవు మళ్లీ 20 సంవత్సరాలైతేగాని అక్కడ ఏమీఉండవు. నెల్లూరువాళ్లకు ఆంధ్ర యూనివర్శిటీలో పలుకుబడి ఏమీ లేదు. దగ్గరజిల్లాలవాళ్లకు మాత్రమే ఉంది. మా నెల్లూరుజిల్లావాళ్లు చాలా ఉదారులు. మేము ఆంధ్రయూనివర్శిటీలో రేపటినుంచి రెండుసంవత్సరాలపాటు ఉండి తరవాతా తిరుపతికిపోతాం అంటె ఇక్కడ permanent గా ఉండేవాళ్లను ఖాతరు చేస్తారుగాని మమ్మల్ని చూడరు. మా పిల్లలు అటు మద్రాసులో చదవటానికీ వీలుండదు, ఇటు ఆంధ్రయూనివర్శిటీలో చదవడానికీ వీలుండదు. ఎటూకాకుండా మా నెల్లూరు జిల్లావాళ్లు చాలా disadvantage లో పడతారు. కాబట్టి ఈవేళ నెల్లూరుకు ఇక్కడ ఉండే అవకాశాలేకాకుండా మద్రాసులోకూడా మాకు అవకాశాలు ఇవ్వాలని చెపుతున్నాను. అవకాశాలంటే పిచ్చాసుపత్రిలో సీట్లు కేటాయించడం మొదలైనవికావు. ఈనాడు అక్కడున్నటువంటి ప్రెసిడెన్సీకాలేజీలోను, మెడికల్ కాలేజీలోను, ఇంజనీరింగ్ కాలేజీలోను మాకు కావలసిన సదుపాయాలు ఇవ్వాలి. మాకు ఆంధ్రయూనివర్శిటీలోను మదరాసు యూనివర్శిటీలోను ఫెసిలిటీస్ ఇవ్వాలి. ఈ రెండుసంవత్సరాలతరువాత మమ్మల్ని ఒక undeveloped University తో కలపివేస్తారు కాబట్టి మద్రాసు యూనివర్శిటీలోను, ఆంధ్రయూనివర్శిటీలోను కూడా మాకు ఫెసిలిటీస్ ఉండేటట్టు చేయమని కోరుతున్నాను.

Sri K. Varadachari :—ఉపాధ్యక్షా ! ఈ నెల్లూరువిషయంలో పెద్ద వాదం లేవదీసినారు మన కృష్ణారావుగారు. అఫిలియేటింగ్ యూనివర్శిటీ చేసేపని అంతా సిలబస్సులు పెట్టడం, examinations పెట్టడం, ఇంతకుమించి ఏమీ లేదు అన్నారుకాని, రెండుసంవత్సరాలతరవాత తిరుపతిలో చేరితే వచ్చే నష్టాలు ఏమిటో చెప్పలేదు. ఈ సిలబస్‌లు, పరీక్షలు, ఏ యూనివర్శిటీ అయినా చేస్తుంది. నెల్లూరుకు రాయలసీమజిల్లాలతో పనిలేదనిచెప్పితే ఫరవాలేదు. ఇక అఫిలియేషన్ విషయం ఒప్పుకోవడం అయిపోయింది. ఇక ఎన్ని జిల్లాలు ఇందులో ఉండాలనేది మాత్రం ఉంది. ఈ యూనివర్శిటీని ఆ యూనివర్శిటీ ఒక స్థాయిలో పెట్టాలని మనకు [illegible] ఉందో, లేదో ఈ వాదంలో ఏమీ [illegible] లేదు. కాబట్టి [illegible]

Sri B Sankarayya — ఉపాధ్యక్షా! నిన్న ఒక సవరణ అంగీకరించబడినది. రెండు సంవత్సరాలతరువాత అఫిలియేషన్ విషయం వస్తుందికాని ఇప్పుడు రాదనిచెప్పినతరువాత ఈ నెల్లూరువిషయం తొలగిస్తారని మేము అనుకున్నాం. ఇప్పుడు నెల్లూరు ఆంధ్రయూనివర్సిటీలో ఉంది. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెండుసంవత్సరాలలో అఫిలియేటింగ్ విశ్వవిద్యాలయం అవుతుంది కాబట్టి నెల్లూరును తీసుకువెళ్లి తిరుపతి యూనివర్శిటీలో చేర్చుదామని ప్రభుత్వం ఏవిధంగా భావించిందో తెలియదు. నెల్లూరులో ఉన్నటువంటి విద్యావేత్తలు తమ అభిప్రాయాన్ని ఇచ్చారా! లేక కమిటీ అనుకూలమైన అభిప్రాయమిచ్చిందా? ఎటువంటి అభిప్రాయం లేకుండా ఈ నెల్లూరు అనేది దీనిలోకి తీసుకురావడం మంచిదికాదు. రెండుసంవత్సరాలతరువాత ఆలోచించవలసినదాన్నిగురించి ఇప్పుడు తీసుకురావలసిన అవసరం లేదు. "రెసిడెన్షియల్ యూనివర్శిటీ కావాలనేవారు రాయలసీమతో మాకు ఏమీ సంబంధంలేదని పచ్చిగా చెప్పరాదా అని" చెప్పారు. ఎటువంటి ప్రాంతీయభేదాలు లేకుండా ఆంధ్రదేశాన్నంతనీ ఒక విశ్వవిద్యాలయం క్రింద నడుపుకోవాలని చెప్పాం. ఇందులో ప్రాంతీయభేదం లేదనికూడా మంత్రిగారికి తెలుసు. తెలిసికూడ నందిని పందినిగా చేసి చూపిస్తున్నారు. ఈనాడు ఆంధ్ర రాయలసీమ భేదాలు తెచ్చింది ఎవరు? ఈ నాడు ఆంధ్రయూనివర్శిటీలో రాయలసీమ కాలేజీలను చేర్చకపోవడానికి కారణం ఎవరని అడుగుతున్నాను. ఈ ప్రాంతీయ భేధాలు రెచ్చకొట్టడానికి దాన్ని తీసుకువస్తున్నారు ఈ నాడు నెల్లూరువాళ్లను రాయలసీమతో ఏమీ సంబంధంలేదని చెప్పమంటున్నారు. వాళ్లతో మాకు అన్నివిధాలా సంబంధంకావాలి. ఈ నాడు నెల్లూరు ఆంధ్రయూనివర్శిటీతో కలిసిఉంది. దీన్ని ఉన్నది ఉన్నట్టుగా ఉంచాలని చెపుతున్నాను. దీన్ని తిరుపతి యూనివర్శిటీలో చేర్చడానికి ఇంతవరకు అనుకూలించేవాళ్లు లేరు. కాబట్టి వెంటనే ఆ clause నుంచి నెల్లూరు అనే పదాన్ని తొలగించాలని చెపుతున్నాను.

Sri C. V. K Rao :— అధ్యక్షా! ఈ బిల్లుతెచ్చిన మంత్రిగారిదృష్టికి ఒక విషయాన్ని తీసుకొస్తున్నాను. ఆంధ్రయూనివర్శిటీ Senate ఇంతకుముందే నెల్లూరు జిల్లాలోని కాలేజీలను ఆంధ్రయూనివర్శిటీనుంచి తొలగించడం సబబుకాదని ఒకతీర్మానం చేసింది. ఆ Senate లోని ఇద్దరు సభ్యులు కలిసి ఈ వెంకటేశ్వరయూనివర్శిటీ report ను తయారుచేశారు. ఆ ఇద్దరుమెంబర్లు, Senate యొక్క తీర్మానమును, Senate యొక్క అభిప్రాయమును బలపర్చవలసియున్నది. ప్రభుత్వం నెల్లూరుజిల్లా కాలేజీలను వెంకటేశ్వరయూనివర్శిటీతో చేర్చాలనిచెప్పి తీర్మానించినది కాబట్టి వారు Senate యొక్క అభిప్రాయాన్ని బలపర్చలేకపోయారు. లేకపోతే బలపరచిఉండేవారు. ఈ report ను ఆ తీర్మానానికి తరువాత తయారుచేశారో ముందే తయారుచేశారో తెలీదు ఈ విధంగా నెల్లూరు కాలేజీలను శ్రీ వెంకటేశ్వరయూనివర్శిటీలో చేర్చవలెననే ఈ తీర్మానాన్ని నెల్లూరులోని పలుప్రముఖులు వ్యతిరేకించారు. ఎవరికీ ఈ విధంగా చేయడం ఇష్టంలేదు. ఆంధ్రదేశప్రజానీకమంతా నెల్లూరుకాలేజీలను కూడా కొత్తయూనివర్శిటీతో కలపడం

[Sri C. V. K. Rao] [31st May 1954

చాలా అక్రమమని, సబబుకాదని అనేకతీర్మానాలుచేస్తున్నారు. అందుచేత ఆ Senate యొక్క అభిప్రాయాన్నిబట్టి, ప్రజాభిప్రాయాన్నిబట్టి నెల్లూరుకాలేజీలను ఆంధ్రాయూనివర్శిటీనుంచి తొలగించవద్దని నేను మనవిచేస్తున్నాను.

Sri G. C Kondaiah — నెల్లూరుజిల్లాలోని కాలేజీలను క్రొత్త యూనివర్శిటీతో కలపాలనేదానినిగురించి నేను చెప్పవలసింది అంతా చర్విత చర్వణంగా ఉన్నది. ప్రస్తుతం రాయలసీమకాలేజీలన్నీ మద్రాస్‌యూనివర్శిటీకి affiliate అయి ఉన్నాయి. ఎలాగైనా ఈ క్రొత్తయూనివర్శిటీని రెండుసంవత్సరములవరకు Residential University గా ఉంచి, ఆ తరువాత దానికి మిగతా రాయలసీమలోని కాలేజీలను, నెల్లూరు జిల్లా కాలేజీలను కలిపి Affiliating University చేయాలని ప్రభుత్వం తీర్మానించుకొన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ రాయలసీమజిల్లాలలోని కాలేజీలు ప్రస్తుతం మద్రాస్ యూనివర్శిటీకి affiliate అయివున్నాయి. ఈ రెండుసంవత్సరములు ఈ కాలేజీలను మద్రాసుయూనివర్శిటీనుంచి విడదీసి, ఆంధ్రాయూనివర్శిటీలోచేర్చి తరువాత వీటిని, నెల్లూరుజిల్లా కాలేజీలనుకూడా చేర్చి ఈ తిరుపతియూనివర్శిటీని Affiliating University గా చేయాలని అంటున్నారు. నెల్లూరుజిల్లా కాలేజీలను ఈ క్రొత్తయూనివర్శిటీతో చేర్చడానికి ఎవరూ సుముఖంగాలేరు. ఆంధ్రయూనివర్శిటీ Senate కూడా దీనికి చాలా వ్యతిరేకంగా ఉన్నది. నెల్లూరుజిల్లా కాలేజీలను ఆంధ్రా యూనివర్శిటీనుంచి వేరుచేసినట్లయితే నెల్లూరు కాలేజీలవారికి చాలా నష్టంవస్తుంది. ఇపుడు వాటికివున్న standard పోతుంది. అందుచేత ఆ ప్రాంతంలోని వారెవ్వరూ దీనికి ఇష్టంగాలేరు. నెల్లూరుకాలేజీలు కొన్ని సంవత్సరములతరబడి ఆంధ్రాయూనివర్శిటీలో ఉన్నవి. వాటికి ఇప్పటికి ఒకవిధమైన standard వచ్చింది. ప్రస్తుతం మద్రాస్ యూనివర్శిటీలో ఉన్న కాలేజీలను ఈ రెండుసంవత్సరములలోపల మద్రాస్‌యూనివర్శిటీనుంచి విడదీయక రెండు సంవత్సరములవరకు మద్రాస్‌యూనివర్శిటీలోనే ఉంచడం మంచిది. ఎందువల్లనంటే ఈ కాలేజీలను ఒకసారి ఆంధ్రయూనివర్శిటీలో కలపడంవల్ల ఆంధ్రరాష్ట్రంలోని కాలేజీలన్నీ కూడా ఒకే యూనివర్శిటీ క్రింద ఉన్నట్లవుతుంది. రెండు సంవత్సరములతరువాత నెల్లూరు కాలేజీలతోసహా వాటిని విభజించి క్రొత్తయూనివర్శిటీతో కలపడంవల్ల, మన ఆంధ్రదేశాన్ని ఒకవిధంగా విభజించినట్లు అవుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందువల్ల ఈ విధంగా విభజించడానికి ప్రయత్నిస్తున్నారో తెలియకుండా ఉన్నది. నెల్లూరుజిల్లా ప్రజలు ప్రతివారూ దీనికి చాలా వ్యతిరేకంగా ఉన్నారు. అందుచేత దీనిని ప్రజాభిప్రాయమునకు అనుగుణ్యంగా చేయవలెనని కోరుతున్నాను. నెల్లూరుజిల్లా కాలేజీలను క్రొత్తయూనివర్శిటీతో affiliate చేయడంవల్ల, నెల్లూరుకాలేజీలకు ప్రత్యేకంగావచ్చే ప్రయోజనమేమీలేదు సరికదా, అనేక నష్టాలున్నందువల్ల ప్రజలు, ఆ కాలేజీలకు సంబంధించినవారుకూడా దీనికి చాలా వ్యతిరేకంగా ఉన్నారు. కాబట్టి నెల్లూరుజిల్లాలోని కాలేజీలను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రెండుసంవత్సరములతరువాతనైనా [illegible] ప్రజాభిప్రాయం ప్రకారం చేస్తారని నేను ఆశిస్తున్నాను.

31st May 1954]

Sri B. Krishnamurthi Rao — నేను ఈ సవరణపై వరదాచార్యులు గారు చెప్పిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. కృష్ణారావుగారు మాట్లాడినసందర్భంలో వారుపయోగించిన ఒక పదానికి నాగిరెడ్డిగారు రాజకీయవాదులనే జూదగాండ్రు అని తర్జుమా చేశారు.

Sri M. Hanumantha Rao — ఉపాధ్యక్షా! మనం ఈ చర్చను సాగించుచున్నపుడు ఈలాంటివిషయములను చర్చనీయాంశములుగా తీసుకురావడం బాగాలేదను కుంటాను. దీనిని ఇచ్చట ఈ సమయంలో ఈ విధంగా తీసుకురావలసిన అవసరంలేదు. దీనిమీద ఇందాక కృష్ణమూర్తిరావుగారు point of order raise చేయడం దానిమీద మీరు తీర్పుచెప్పడంజరిగింది. తరువాత దీనిని మళ్లీ చర్చనీయాంశంగా తీసుకురావడం సమంజసంకాదని నేను మీకు మనవిచేస్తున్నాను.

Sri Pillalamarri Venkateswarlu — ఉపాధ్యక్షా! దీనిపైన మొట్ట మొదటిసారి కృష్ణమూర్తిరావుగారు Point of order తీసుకురావడం, మీరు దానిని out of order అనిచెప్పి తీర్పుయివ్వడంజరిగింది అయినాకాని మరల వారు దీనిని ఇక్కడ ఈ సందర్భంలో తీసుకురావడం బాగాలేదని నేను చెప్తున్నాను. ఈ విషయమును వదలివేసి మనం అసలువిషయమునకు వెడదాం.

Sri B. Krishnamurthi Rao :— Political gamblers అంటే నాగిరెడ్డిగారు తర్జుమాచెప్పారు "రాజకీయవాదులనే జూదగాండ్రు" అని......

Deputy Speaker — వారు Political gamblers అనేదానిని తెలుగులోనే చెప్పారా?... ..

Sri B Krishnamurthi Rao —కృష్ణారావుగారు political gamblers అని English లో చెపితే, దానిని నాగిరెడ్డిగారు, "రాజకీయవాదులనే జూదగాండ్రు" అని తర్జుమాచేశారు.

Deputy Speaker :— ఆయన మొదటిసారి మాట్లాడినపుడు ఆ పదాన్ని ఉపయోగించలేదు. ఆయన రెండవసారి మాట్లాడేటపుడు అన్నారేమోనని నేను official report లో కూడా refer చేశాను. నేను ఆ మాట వినడంకూడా జరగలేదు. అయినా నేను పొరపాటుపడుతున్నానేమోనని official report కూడా చూశాను. ఆ word కనబడలేదు. అందువల్ల దీనిపై point of order తీసుకురావలసిన ప్రత్యేకత ఏమీ లేదను కుంటాను. దీనిమీద ఏమైనా మాట్లాడతారా?

Sri B. Krishnamurthi Rao .— మాట్లాడనండి.

Sri Raja Sagi Suryanarayana Raju :— నన్నుకూడా ఆయన "రాజకీయ జూదగాడ" ని అన్నారు.

Sri Pillalamarri Venkateswarlu — నెల్లూరుజిల్లాను రాయలసీమ కాలేజీలతో కలిపి, క్రొత్తయూనివర్శిటీకి కలపాలనే చోట నెల్లూరుజిల్లాను తొలగించాలని మా అభిప్రాయము వరదాచారిగారు ఈ విధంగాచెప్పడంలో ఉప్పు, ఊరగాయి లేనేలేదని చెప్పారు. ఈ వాదంలో ఉప్పు, ఊరగాయ లేదంటున్నారు వరదాచారిగారు. ఆంధ్ర దేశంలో అంతాకూడా ఉప్పు ఊరగాయ ఉన్నాయని వరదాచార్యులుగారు తెలుసుకునే అవకాశంకల్పించవలసి ఉంది. ఉప్పు, ఊరగాయ దేనిలోఉన్ననూ, ఈ వాదంలో కన్పించడంలేదనేటువంటిది ఏమీ ఆశ్చర్యకరమైనదికాదు. ఆయన దీనిని ఏ ఉద్దేశ్యంతో చెప్పారో, ఏ ఉద్దేశ్యంతో ఈ నెల్లూరుకాలేజీలను వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి affiliate చేయాలని తీర్మానంతీసుకువచ్చారో బోధపడడంలేదు. ముందు Residential గా start చేసి రెండుసంవత్సరములైనతరువాత Assembly లో తేల్చుకుందాము అంటే దానికికూడా ప్రభుత్వం అంగీకరించలేదు. వాళ్లు కొన్ని రాజకీయ కారణములవల్ల నెల్లూరు కాలేజీలను రాయలసీమకాలేజీలతో కలిపి క్రొత్తయూనివర్శిటీకి affiliate చేయాలని నిశ్చయించారు. మేముచేసిన సవరణ వాళ్ల రాజకీయకారణాలకు భిన్నంగాఉన్నది. అందువల్ల మా సూచనను అంగీకరించలేదు. ఈ రెండవ యూనివర్శిటీకి సంబంధించిన కమిటీ report ను ఎంతో ఆతృతతో, ఎంతో అవస్థపడి, తయారుచేశారు. దానిని ఎందువల్ల ప్రభుత్వం అంగీకరించలేదు? అసలు నెల్లూరుజిల్లాను include చేయవలసిన అవసరంలేదు. ఇలాంటి ఉద్దేశ్యం చాలా చెడ్డఉద్దేశ్యం. కేవలం రాజకీయకారణములవల్లనే నెల్లూరుజిల్లా కాలేజీలను include చేయడంజరుగుతోంది. ఈ రాజకీయకారణములవల్ల అచ్చటివిద్యార్థులకు చాలా నష్టంకల్గుతుంది. విద్యార్థులకు నష్టంకల్గించడానికి మేము, అంగీకరించలేము. అందువల్ల నెల్లూరుజిల్లాను include చేయాలనేమాటలను తొలగించాలని ఉన్న amendment ను మేము బలపరుస్తున్నాము.

Sri K V. Ramasami :—ఇది కేవలం నెల్లూరుజిల్లాకు సంబంధించినది కనుక నెల్లూరుజిల్లా శాసనసభ్యుల majority అభిప్రాయంప్రకారం ఈ విషయం పరిష్కరింపబడాలని నా కోరిక. వారి majority అభిప్రాయంప్రకారంగా, గవర్నమెంట్ వారు సవరణను అంగీకరించవలయునని నా ఉద్దేశ్యం.

Sri T Nagi Reddi :— అధ్యక్షా! నేను ఈ విషయమై ఏమీ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదుకాని, ప్రభుత్వంవారు నిరాకరించిన report ను తిరిగి వారికి జ్ఞాపకంచేద్దామనుకొంటున్నాను. ఆ రిపోర్టులో రెండు ప్రధానమైన విషయము లున్నవి. ఒకటి Andhra University ని Affiliating University గా చేయడానికి teaching లోను research లోను తగిన standard reach అయినది అని ఉంది. నిజంగా standard ఉన్నపుడు, దానిని వృద్ధిచేయడాని ప్రయత్నించాలికాని వృద్ధిచేస్తున్నారుకాని, ఈ క్రొత్తయూనివర్శిటీ ఒక standard ను reach అవకుండానే మొదట్లోనే Affiliating University గా చేస్తున్నారు అనే సందేహం నాకు కల్గింది. అందువల్లనే

కృష్ణారావుగారు మాట్లాడుతూ ఇది పెద్ద రాజకీయపు ఎత్తులాఉంది వీళ్లంతా Political gamblers అని అన్నారు. Gambling లో ఎత్తులువేయటానికి ఉన్నసావకాశాలే రాజకీయాలలోకూడా ఉన్నాయి ఈ వెంకటేశ్వరయూనివర్శిటీని affiliating గా ఏర్పాటుచేయడంకూడా ఒక రాజకీయపు ఎత్తులాగే ఉంది.

వాళ్లు యిక్కడ ఎంతచక్కగా చెప్పారో ఒకసారి చూడండని నేను చెబుతున్నాను

> "It was also suggested that the Andhra University has at present reached a certain balance between its teaching and research work on the one hand, and the number of colleges on the other."

మొన్న పంతులుగారు మాట్లాడుతూ అందరూ residential అని మాట్లాడేరేగాని residential యొక్క వుపయోగం చెప్పలేదన్నారు. అట్లాగే ప్రభుత్వం యీ నాడు నెల్లూరుచేర్చాలి, చేర్చాలి అంటారేగాని కారణాలు యేమిటో ఎక్కడా చెప్పలేదు. కమిటీవాళ్లు యింకోకారణంకూడా చెప్పారు. వారు పేర్కొన్నకారణం చాలా ప్రధానమైనది. ఎందుకంటారా! యీ కమిటీని report వ్రాయమనిచెప్పి ప్రభుత్వం యీ నిర్ణయం చేసినది కమిటీవాళ్లనుపిలిచి నెల్లూరుకూడా వుండాలనీ చెప్పారు లేకపోయినట్లయితే కమిటీ రిపోర్టులో ఈ sentence ఎందుకు కనబడుతుంది? తెలిసి ఉండబట్టే నెల్లూరుచేర్చాలనే ప్రభుత్వ అభిప్రాయానికి ఆశ్చర్యపడిపోయింది. ఇదేమిరా ఇప్పుడు దేనికి చేరుస్తారు, 25 సంవత్సరాలుగావున్న ఆంధ్రయూనివర్శిటీకి tradition రావడం చాలవిండ్లు పట్టింది. అటువంటప్పుడు tradition గల నెల్లూరుకాలేజీలను వాల్తేరుయూనివర్శిటీనుండిమార్చి తిరుపతియూనివర్శిటీకి చేర్చాల్సిన అవసరం యేమివున్నదని ఆలోచించి ఆలోచించి, యేమీ చెప్పడానికితోచక కడకు ఒకమాట అనేశారు.

> "We are, however, not very clear why it has been suggested that Nellore, which right from the inception of the Andhra University, was affiliated to that University, should now be included in the area of affiliation of the new University."

ఈ ఆశ్చర్యం కలగడానికి రెండు కారణాలున్నాయి. Traditions మాత్రమేకాదు. నేను యింతకుముందే చెప్పినట్లుగా యూనివర్శిటీ standard వృద్ధి కావాలంటే యీ యూనివర్శిటీని దేశం మొత్తంమీదవున్నటువంటి యూనివర్శిటీలు recognise చేయాలంటే కొంత కాలం పడుతుంది. అటువంటిసందర్భంలో ఆశ్చర్యపడ్డారు కమిటీవారు. తల్లినుంచి ఎడబేసి మారుటతల్లికి ఎందుకు నెల్లూరును అప్పగిస్తున్నారు ఆంధ్రయూనివర్శిటీలో, 25 సంవత్సరాలకు పెద్ద standard తెచ్చుకుని అభివృద్ధిచెందిన యీ నెల్లూరుకాలేజీలను యీ నాడు ఈ కారణంచేత అటువైపుకు మార్చాలో వాళ్లకు బోధపడలేదుకాని రాజకీయాలను రోజు రోజూ చూచినటువంటి మనకు ఎందుకు బోధపడదు? కోటిరెడ్డిగారు తల వూపుతున్నారు.

[Sri T. Nagi Reddi] [31st May 1954

ఆయనకు సరిగా బోధపడ్డది అనుకుంటాను రాయలసీమ పేరుపెట్టి 5 జిల్లాలను వేరుచేశారు. రాజకీయ మోక్షంకోసం, యింకో జిల్లాను కలపాలని ఆలోచించారు. అందుచేత natural గా నెల్లూరును కలపాలన్న అభిప్రాయం కలగడంలో ఆశ్చర్యం లేదు. నేను ఒక్క విషయం ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ చర్య తీసుకోడానికిముందు ఆంధ్రా యూనివర్శిటీ Syndicate ను, సెనేటును ఎందుకు విచారించలేదు? ప్రభుత్వం యూనివర్శిటీని develop చేయాలని అనుకుంటున్నప్పుడు ఆంధ్రదేశములో వున్నటువంటి యూనివర్శిటీలో ఒకభాగం తీసివేయాలనుకుంటున్నపుడు ఆంధ్రయూనివర్శిటీ Syndicate ను కాని Senate ను గాని Vice-Chancellor ను గాని ఎందుకు అడగలేదు? ఈ విషయం ఆంధ్రయూనివర్శిటీ సెనేటులోకి వచ్చిందా? సెనేటులో చర్చ జరిగిందా?

Sri P. Venkatasivaiah — ఆంధ్రయూనివర్శిటీలోనుంచి నెల్లూరుజిల్లాలోని కళాశాలలను తీసివేయరాదని తీర్మానం చేసినది.

Sri T. Nagi Reddi :— I did not attend it. I wish I had attended it శివయ్యగారు చెప్పినట్లు ఒక్క dissenting vote కూడా లేకుండా తీర్మానం pass అయినది. dissenting vote లేకుండా Vice-Chancellor అధ్యక్షతను జరిగినటువంటి ఆ Senate Meeting లో వారు unanimous గా యీ అన్యాయాన్ని, ఈ దురదృష్టకరమైన .....

The Hon. Sri N Sanjeeva Reddi — ప్రతిపక్షనాయకులు అక్కడ లేకపోయినా చూసినట్లు, ఏమి శైలి, ఏమి వర్ణన, ఏమి కవిత్వం!

Sri T. Nagi Reddi .— సంజీవరెడ్డిగారి చర్యలు చూస్తుంటే కవిత్వమే కాదు దుఃఖంకూడావస్తుంది. దుఃఖంతో కూడిన కవిత్వం మనదేశానికి అలవాటే. యూనివర్శిటీవాళ్లు చేసినటువంటి తీర్మానం చూశాను. వారు చేసినటువంటి వుపన్యాసాలు పత్రికలలో చదివాను. యూనివర్శిటీలో నున్నటువంటి అన్నిప్రాంతములవారు ఏకగ్రీవంగా నిర్ణయించి అది తప్పు అనీ, ఆ తప్పు చేయవద్దనీ మా యూనివర్శిటీనుండి నెల్లూరును కోరారు కనుక మార్చవద్దని శాసనసభ్యులందరకు విజ్ఞప్తిచేస్తున్నాను. రాజకీయవుద్దేశాలు దీనిలోనికి తీసుకు రావద్దనీ పట్టాభిరామారావుగారు ఈ యూనివర్శిటీ discussion బ్రహ్మాండంగా చెప్పారు. విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సముబిల్ నిర్ణయాలు చేయాలని ఉద్బోధించారు. అయితే అదే దృష్టితో సెనేటు సభ్యులందరు ఆలోచించి unanimous గా ఒక తీర్మానం చేశారు.

The Hon. Sri T. Viswanatham :— నేనూ proceedings చదివాను.

Sri T. Nagi Reddi :— Voting కు పెడితే వ్యతిరేకంగా ఒకరూ చెప్పలేదు.

The Hon. Sri T. Viswanatham :— [illegible]

31st May 1954]

Sri T. Nagi Reddi — విశ్వనాథంగారు అట్లానేచెపుతారు. బంజరు భూములను పంచియిమ్మని తీర్మానం ఏకగ్రీవంగాచేస్తే చేయలేదని, మాట్లాడలేదని అంటారు.

The Hon Sri T Viswanatham — ఎవరూ చెప్పలేదనడం తప్పు అన్నాను.

Sri T. Nagi Reddi — చెప్పారనడంలో సందేహంలేదు. తీర్మానంద్వారా చక్కగా చెప్పారు, వద్దనిచెప్పారు. అది ప్రధానమైనసమస్య. ఈ విశ్వవిద్యాలయంలో 25 సంవత్సరాల అనుభవంగల కాలేజీలభవిష్యత్తును యీ విధంగా మనం నాశనంచేయడం ప్రమాదకరం అని చెప్పి వారించారు. పోనీ, వాళ్లను అడిగుతే అట్లా చెప్పారు. నెల్లూరు M. L. A. లను పిలిచి " మీ జిల్లా కాలేజీలను ఈ యూనివర్శిటీనుండి తీసి యింకో యూనివర్శిటీకి కలుపుతాం " అనే విషయమై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారా ? అదీ చేయలేదు. ఏమీ చేయక ఈ కార్యక్రమం ఎందుకు తీసుకున్నారు ? ఈ ప్రమాదకరమైన చర్యవల్ల ఆంధ్ర యూనివర్శిటీనుండి నెల్లూరుజిల్లాలోని కాలేజీలకు రావలసినటువంటి లాభం రాకుండా మనం అడ్డుపడుతున్నాం. మంత్రులూ అడ్డుపడుతున్నారు. ఈ ప్రమాదాన్ని గుర్తించి యిప్పటికైనా సరే విరమించుకున్నాం, యీ policy మానుకున్నాం, అని చెబితే వారికి, వారి ఆలోచనలోనున్న విశ్వవిద్యాలయానికి చాలా మేలుచేసినవారవుతారనీ, నెల్లూరుజిల్లాలోని కాలేజీలను వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి కలిపే ఆలోచనమంత్రిగారు యిప్పటికయినా విరమించుకుంటారని ఆశిస్తున్నాను.

The Hon. Sri T. Viswanatham .— అధ్యక్షా ! ఇప్పుడు ఏ amendment మీద చర్చ జరుగుతోంది ?

Deputy Speaker — Clause 3. Sub clause 1 లో... "Nellore" delete చేయమని

The Hon. Sri T. Viswanatham :— ఈ amendment ఒప్పుకునేదాని కన్న sentence complete గా సవరించుకుంటే మంచిది.

Sri T. Nagi Reddi :— For the existing sub clause, we shall have :— "There shall be constituted in and for the area comprising the districts of Anantapur, Cuddapah, Kurnool and Chittoor, a University by name Sri Venkateswara University."

బహుశః " Sri Venkateswara University " అని add చేయకపోయినా ఇబ్బందిలేదు. ప్రధానంగా

There shall be constituted in and for the area comprising the districts of Anantapur, Cuddapah, Kurnool and Chittoor." అని ఉండాలి.

Sri Vavilala Gopalakrishnaiah — అవసరమైతే by name Sri Venkateswara University అని ఇప్పుడు కలుపుటకు ఇబ్బందిలేదు. చిన్నపొరపాటుంటే third reading లో సర్దుకోవచ్చుననుకున్నాను. అనుజ్ఞ ఇస్తే కలిపిచదువుతాను.

"There shall be constituted in and for the area comprising the districts of Anantapur, Cuddapah, Kurnool and Chittoor, a University by name Sri Venkateswara University." ఇప్పుడు సరిపోయిందనుకుంటాను.

The Hon Sri S. B. P Pattabhirama Rao — ఈ clause పైన discussions విన్నతరువాత, ముఖ్యంగా ప్రతిపక్షనాయకులు దానిమీద వాదన లేవదీసినప్పుడు, నాకు చిన్నప్పుడు చూచిన గయోపాఖ్యాననాటకం జ్ఞాపకంవచ్చింది. (నవ్వు) గయుడుమాత్రం కనిపించలేదుకాని, కృష్ణార్జునులున్నారు. ఇది రాజకీయదృష్టితో పెట్టిందికాదు. మీరు ఆ దృష్టిని మరలించితేతప్ప మీకే ఇబ్బందియున్నది. మీరు ఆ ప్రదేశంవారు. అన్నిప్రదేశాలనూ ప్రభుత్వం సమానంగా చూస్తుందని చెప్పుచున్నప్పుడు మీరు ఈ విధంగా మాట్లాడడం సబబుకాదు. యాథార్థంగావచ్చినప్పుడు విశ్వవిద్యాలయం పేరు మారిస్తే విశ్వవిద్యాలయానికీ, విద్యకూ కూడా ఆటంకంవస్తుంది. మీవారిదేకదా ఈ విశ్వవిద్యాలయం. రాయలసీమకోసమే ఏర్పడింది. రాయలసీమజిల్లాలకోసమే ఏర్పడింది అని చెప్పింది ప్రతిపక్షమేకదా. ఆ విధంగా Nellore తీసివేస్తే మిగిలేజిల్లాలు ఏవి? దానికిపెట్టించే విశ్వవిద్యాలయం ఏది. ఓటుకుతెండి. ఓటుతో నిర్ణయంచెయ్యండి. అప్పుడు ఓటుచేసినవారిదే బాధ్యత అవుతుంది. ఓటులో తీసివేసినా ఒప్పుకుంటాను. ఆ బాధ్యత నాదికాదు. విశ్వవిద్యాలయం కేవలం నాలుగుజిల్లాలకోసం ఇచ్చింది ప్రభుత్వం అంటే అప్పుడు వారిదే ఆ బాధ్యత.

Sri T. Nagi Reddi :— ఆ దృష్టితోనే చూస్తున్నాంలెండి.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao : — మీరు బాధ్యతతో కూడుకుని ప్రవర్తిస్తున్నారనే అనుకుంటున్నాంగాని బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారనుకోడంలేదండి. ఆ విశాలదృష్టి మీకు లేకపోయిందే అని విచారపడుతున్నాను. ఐతే నెల్లూరు ఎందుకు ఇందులోచేర్చారనేవిషయంలో ఆఖరికి ఎంతదూరంవెళ్ళారంటే, ప్రతిపక్షనాయకులు ఆ కమిటీతీర్చి దిద్దిఇచ్చినటువంటి report ను కూడా శంకించారు. విద్యావేత్తలను కూడా అనుమానించారు. ప్రభుత్వం విద్యావేత్తలను ఎందుకుపెట్టిందని అనుమానం తెలియచేశారు. ఆ విషయంలో నాకు చాలా విచారకరంగాఉంది. ఇది బుద్ధిపూర్వకంగా చేశారనుకోను. విశ్వవిద్యాలయాధికారులను సంప్రతించాం. ఏవిధంగాకలిపితే బాగుంటుందని అడిగితే వారి discussions అన్నీ పంపారు. Discussions ఏ తీరుగా నడిచాయో పరిశీలించాము. కొంతమంది తీవ్రంగా వాదించారు. ఈ విషయం మా సలహాకై ఎందుకు పంపింది మాకు తెలియలేదన్నారు. నెల్లూరు[illegible] ప్రత్యేక విశ్వవిద్యాలయానికి దగ్గరగా

ఉన్నవి. విశ్వవిద్యాలయ కేంద్రానికి దగ్గరగా ఉన్నప్పుడు కళాశాలలకు లాభం అని నేను చెప్పనక్కర్లేదు. Krishna Rao గారి వాక్చాతుర్యం విన్నప్పుడు మాకు తెలిసింది. "కాలేజీలకు వెళ్ళ లేదుగాని, పిచ్చిఆసుపత్రిదగ్గరగా వెళ్ళారు నెల్లూరుకు అంతదగ్గరగా ఉండడం వల్ల అంతేలాభమని చెప్పారు." మదరాసులోయున్న ప్రభుత్వకళాశాలలో Presidency College, Queen Mary's College, ఇంకా ఇతరకాలేజీలలో స్థానంకావాలన్నారే, ఎల్లాగవస్తుందో నాకు తెలియడంలేదు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని అన్నికళాశాలలకూ రావాలిగాని నెల్లూరుకుమాత్రం ఎల్లా స్థానంవస్తుంది. కాని వారు చెప్పినదాని కర్థం ఏమిటను కున్నానంటే, నెల్లూరు మదరాసుకు దగ్గరగా ఉన్నది కాబట్టి అక్కడివారికి అది సదుపాయంగా ఉంటుందని అల్లాచెప్పారని అర్థం చేసుకున్నాను. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి దూరంలో ఉన్నది కాబట్టి, తిరుపతి విశ్వవిద్యాలయానికి 100 మైళ్ళలోపుగానే ఉంటుందని కలిపాంగాని వేరు ఉద్దేశంతో కాదు. ప్రతిపక్షనాయకులు నల్ల అద్దాలను తీసివేయమని కోరుతున్నాను. కృష్ణారావుగారు ఇంకొకవిషయంకూడా చెప్పారు. 25 ఏండ్లుగా ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కలిసియున్నకళాశాలలు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కలపడంవల్ల కొంచం కించ పడుతూయున్నట్లు చెప్పారు. తిరుపతి విశ్వవిద్యాలయం గొప్పదికావాలని నెల్లూరు కళా శాలలుకూడా అక్కడ విశ్వవిద్యాలయంతోకలిసి దాని గొప్పతనానికి తోడ్పడుతాయని ఎందుకనుకోకూడదు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అనుభవంసంపాదించినమీదట తిరుపతి విశ్వ విద్యాలయంలో weight సంపాదించి, దాని కళాశాలలకు పేరు ప్రతిష్టలు ఏర్పడుటకు అవకాశం ఉన్నదని ఎందుకనుకోకూడదు. మేము బలవంతంగా కలుపుతున్నామని అనుకోవద్దు. రాజకీయాలంటూ ఉన్నాయా అని ఆలోచిస్తే దగ్గరగాఉన్న విశ్వవిద్యాలయంతో చేర్చుట వల్ల లాభంఉంటుందనేకాని, దీనికి రాజకీయ అభిప్రాయాల అవసరంలేదు. రాయలసీమను వేరుచేశామని ముందుతరాలవారు అనుకోకుండా ఉంటారు. మీరుకూడా నిదానంగా ఇప్పుడున్న ఉడుకు తగ్గిన తరువాత ఆలోచిస్తే దీనిలోనిమంచి కనుపించుతుంది. దానికోసం కాలం పాడుచేయడం వృధా. నెల్లూరుకళాశాలలు రెండింటిని కలపడంవల్ల నెల్లూరువారికే లాభం. విశ్వవిద్యాలయానికికూడా లాభం నెల్లూరు కాలేజీల management లు వ్యతిరే కిస్తున్నవి, ప్రజలు వ్యతిరేకిస్తున్నారంటున్నారే, నేను నెల్లూరు V. R. కాలేజీ ప్రతినిధులు A. C. సుబ్బారెడ్డిగారిని అడిగితే తిరుపతి విశ్వ ద్యాలయంతో కలపడం మంచిదని చెప్పారు.

Sri T Nagi Reddi :— ఆయనతప్ప ప్రజాప్రతినిధులు దొరకలేదా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao .— ఆయన కళాశాల ప్రతినిధేకాదు. ప్రజాప్రతినిధికూడాను. ప్రజ, ప్రజ అనడంలో నా కర్థం కనిపించడం లేదు. అది ఆటవస్తువా?

Sri T. Nagi Reddi :— ఆటవస్తువుగా ఇదివరకు ఉన్నారు. కాని ఇప్పుడు అభివృద్ధివస్తువులుగా తయారవుతున్నారు.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao.— నెల్లూరుజిల్లా కళాశాలలు ఆ నాలుగుజిల్లాలతో కలసియుండడంవల్ల కళాశాలలకు మంచిజరుగుతుందని, అందువల్ల దీనికి ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

Deputy Speaker :— The question is :—

"There shall be constituted in and for the area comprising the districts of Anantapur, Cuddapah, Kurnool and Chittoor, a University by name Sri Venkateswara University." దీనిని House ముందు పెట్టుతూ ఉన్నాను.

The motion was declared carried. Government pressed for a division and the House divided thus:—

AYES

1. Sri K V Ramesam
2. ,, K Ramiah Chowdari
3. ,, R Siddanna Goud
4. ,, S Vemiah
5. ,, P Pundarikakshacharyulu
6. ,, K Appala naidu
7. ,, G. Lachanna
8. ,, Vavilala Gopalakrishnaiah
9. ,, K. Krishna Rao
10. ,, B Gangayya
11. ,, T Lakshminarayana Reddi
12. ,, G. C. Kondiah
13. ,, K Pattabhiramaiah
14. ,, P Bapu Naidu
15. ,, P Narasimha Reddi
16. ,, G Nageswara Rao
17. ,, M Kunne Rao
18. ,, Kavali Narayana
19. ,, C Prabhakara Chowdary
20. ,, P. Syamasundara Rao
21. ,, R Venkatajagga Rao
22. ,, N Pentan Naidu
23. ,, K Ranga Rao
24. ,, D. Lakshmayya
25. ,, S. Kasi Reddi
26. ,, K. Rajagopala Rao
27. ,, C. V. K. Rao
28. ,, G Bapanayya
29. ,, C. Pulla Reddi
30. Sri Saka Venkata Rao
31. ,, P Venkatasiviah
32. ,, T Potha Raju
33. ,, D Seetharamaiah
34. ,, K. Subba Reddi
35. ,, P S Ramachandra Rao
36. ,, G Rama Rao
37. ,, B Sankarayya
38. ,, K. Malakondayya
39. ,, M Narayanaswamy
40. ,, G. Joseph
41. ,, G Anjaneyulu
42. ,, K. Venkaiah
43. ,, M. Hanumantha Rao
44. ,, Pillalamarri Venkateswarlu
45. ,, T. Nagi Reddi
46. ,, G Yellamanda Reddi
47. ,, K Govinda Rao
48. ,, G. Satyanarayana
49. ,, M Veerabhadram
50. ,, N Sivarami Reddi
51. ,, Chandra Ramalingaiah
52. ,, V. Sri Krishna
53. ,, P. Rama Rao
54. ,, B Lakshminara Raju
55. ,, V. Rama Rao
56. ,, A. Venkataramaraju

Ayes : 56

NOES

1. The Hon. Sri T. Prakasam
2. ,, N. Sanjeeva Reddi
3. ,, K. Koti Keddi
4. ,, T. Viswanatham
5. ,, D. Sanjivayya [Rao
6. ,, S. B. P. Pattabhirama
7. ,, P. Thimma Redd
8. Sri P. Ranga Reddi
9. ,, P. Gopalakrishna Reddi
10. ,, L. Lakshmana Das
11. ,, K. V. Vema Reddi
12. ,, B. Krishnamurthy Rao
13. ,, K. Varadachari
14. ,, K. Balanarayana Reddi

NOES

15 Sri V V Krishnam Raja Bahadur.
16. „ P Sangamnaidu
17 „ H Ramalinga Reddi
18 „ P Satyanarayana Reddi
19 „ G Nagabhushanam
20 „ P Venkataswami Reddi
21 „ K Adikesavalu Naidu
22 „ D. Ramabrahmam
23 „ H. Satyanarayana Dora
24 „ T C Atchannaidu
25 „ P Venkatasubbayya
26 „ K. Shanmugam
27 „ S. Narayanappa
28 „ K Suryanarayana
29 „ R B V Sudarsana Varma
30 „ N. Sankara Reddi
31 „ T N Venkatasubba Reddi
32 „ Raja Meka Appa Rao
33 „ T. Mallayya
34 „ K Venkatanarayana Dora
35 „ K Chenchurama Naidu
36. „ G. Sivasankara Reddi
37 „ K Santhappa
38 „ Ch Indrayya

NOES

39 Sri Thota Ramaswamy
40. „ M Doraikannu
41 „ P Gunnaya
42 „ N Ramabhadra Raju
43. „ R. Lakshmi Narasimham Dora
44 „ Srungaram
45. „ K Veeranna Padal
46. „ Pragada Kotaiah
47 „ Y V Krishna Rao
48. „ Raja Sagi Suryanarayana Raju
49. „ K. Ramaiah
50 „ K Ramamurthy
51 „ B Ramakrishna Reddi
52 „ Bhojja Appalaswamy
53 „ K. Bapanna Dora
54 „ M. Venkata Subba Reddi
55 „ K. V. S. Padmanabha Raju
56 „ K. Venkata Kurmi Naidu
57 „ V. Chidanandam
58 „ M Subba Reddi
59. „ K. Venkata Shetty
60 „ N. V. L Narasimha Rao

Noes 60

Amendment వీగిపోయింది. sub-class యథాతథంగానే ఉంటుంది.

Deputy Speaker:—The question is:—To clause 3(1) add the following proviso "Provided that the affiliation of colleges in the said districts to this University shall come into force only from the commencement of the academic year 1956."

The motion was carried

Sri T Nagi Reddi — ఇందులో ఒక amendment వున్నది.

Deputy Speaker.— అది అంతా అయిపోయింది. 'Clause 3 as amended' ఇప్పుడు vote కు పెడుతున్నాను.

The motion was carried.

CLAUSE 4

The Hon. Sri ఢి. B. P. Pattabhirama Rao:— 4 వ క్లాజును move చేస్తున్నాను. Select Committee "stage లో (2) a లో Oriental languages, Sanskrit learning and research., అనే మాటలకు బదులు "Samskrit and other Oriental languages" అని, (2) 3. లో "Theology" అని కూడ add చేశాము. ఈ clause ను, ప్రతిపాదిస్తున్నాను.

Clause 4 was put and carried.

CLAUSE 5

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— I move Clause 5.*

Clause 5 was put and carried.

CLAUSE 6

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— I move clause 6.

Sri Vavilala Gopalakrishnaiah — నా amendment, నిన్నటి సవరణకు సంబంధించివుంది Consequential amendment గా నిన్న pass అయిన దానితో ఇది పోతున్నదని, నా అభిప్రాయం. అందువల్ల move చేయదలచలేదు

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—I move the following amendment :—

'(1) In sub-clause (2), for the words "the colleges in the University area that are now affiliated to the Madras and Andhra Universities", substitute, "the colleges in the University area (other than the University colleges mentioned in sub-section (1), which remain affiliatad to the Andhra University at the commencement of the academic year 1956."

(2) In sub-clause (5) add "after the commencement of the academic year 1956." '

These are consequential amendments in view of what we have passed already.

Deputy Speaker :—The question is :—

'(1) In sub-clause (2), for the words, "the colleges in the University area that are now affiliated to the Madras and Andhra Universities", substitute, "the colleges in the University area (other than the University colleges mentioned in sub-section (1), which remain affiliated to the Andhra University at the commencement of the academic year 1936";

(2) In sub-clause (5), add, "after the commencement of the academic year 1956." '

The motion was carried.

Sri Vavilala Gopalakrishnaiah :— అధ్యక్షా ! ఇక్కడ, ఒక discrepancy ఉన్నది.

Deputy Speaker :— ఒకమారి ఒప్పుకొన్నతరువాత, allow చేయడానికి వీలులేదు.

31st May 1954]

Sri Vavilala Gopalakrishnaiah :— కొత్తగా ఈ discrepancy arise అయింది కాబట్టి అడుగుతున్నాను.

Deputy Speaker — మీరు వివరించుకోకుండా ఇప్పుడు raise చేస్తే ఎలాగు. I cannot allow.

I now put clause 6 as amended to the vote of the House.

Clause 6 as amended was put and carried.

Deputy Speaker :— I now put clauses 7&8, as there are no amendments to both of them.

Sri Pillalamarri Venkateswarlu :— అధ్యక్షా ! ఈ విధముగా అన్ని క్లాజులు ఒక్కుమ్మడిగా వోటుకు పెట్టినట్లయితే, ఏదైనా ప్రత్యేకక్లాజుమీద మాట్లాడ దలచినవారికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. కనుక అలాకాకుండా, clause by clause చర్చిద్దాము.

Deputy Speaker :— So, we shall take clause 7 first.

CLAUSE 7

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— I move clause 7. As there are no amendments to it, I request the House to accept the clause.

Clause 7 was put and carried.

CLAUSE 8

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— I move clause 8. As there are no amendments to it, I request the House to accept it.

Clause 8 was put and carried.

CLAUSE 9

The Hon. S. B. P. Pattabhirama Rao :— I move clause 9.

Deputy Speaker :— There is one amendment by Sri N. V. L. Narasimha Rao.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— I request him not to move it, in having accepted clause 3.

Sri N. V. L. Narasimha Rao :— I did not follow the Hon. Minister.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— Kindly refer to sub-clause (2) of clause 3.

(Amendment not moved.)

Clause 9 was put and carried.

CLAUSE 10

The Hon. S. B. P. Pattabhirama Rao.—I move clause 10.

Deputy Speaker — There is one amendment of Sri N. V. L. Narasimha Rao.

మొదట Amendment move చేయండి. తరువాత మాట్లాడదలచుకొంటె మాట్లాడండి.

Sri N. V. L. Narasimha Rao.— Sir I move:— "In sub-clause (1) for the words "Governor of Andhra" substitute the words "Chief Justice or Retired Chief Justice."

అధ్యక్షా! ఇందులో "The Governor of Andhra shall be the Chancellor" అని అన్నారు. దీనివిషయమై నేను తమకు కొంత మనవిచేయదలచినాను. ఇంతవరకు Universities అన్నీకూడ ఒకరకంగా నడుస్తున్నాయి. ఇదివరకు నేను మనవి చేసినట్లుగా, బ్రిటిష్ గవర్నమెంటు ఉన్నప్పుడు, ఈ Universities ను వారి ఆధ్వైర్యమున, వారి అజ్మాయిషీ క్రింద నడవడానికిని, వారి అధికారం వాటిమీద చెలాయించడానికిని, మామూలుగా గవర్నరును University కి Chancellor గా పెడుతూ యుండినారు. ఇప్పుడు Chancellor యొక్క function చూచినట్లయితే, వీరు Senate meetings కు preside చేయడము, అంతకన్నా మహోత్కృష్టమైన కార్యము ఈ విద్యార్థులకు పట్టాఇచ్చేరోజున, అనగా convocation రోజున, ఆ స్నాతకవ్రతానికి వీరు అధ్వర్యమువహించి ఉపన్యాసము ఇవ్వడము, ఈ రెండు functions మాత్రము కన్పిస్తున్నవి. ఇప్పుడున్న విధానాలనుబట్టి, ఏవిధమైనటువంటి గవర్నర్లువస్తారో తెలియదు. రాజకీయరంగములోనిపరిస్థితులు మనం చూస్తున్నాము. ఈ రోజు Chief Minister గా ఉన్నవారిని రేపు గవర్నరుగా వేస్తారనుకోండి. ఈ Chief Minister ఎలాటి academic qualifications లేనివారుగా ఉండవచ్చు. విద్యవిషయంగురించి ఏలాటి అనుభవములేకుండా, రాజకీయులలోమాత్రము మహాప్రవీణులైనవారుగా ఉండవచ్చు. వీరు రాజకీయాలలో అగ్రస్థానమువహించవచ్చు. అటువంటివారి అధ్వర్యాన University కార్యక్రమము జరగడమనేది చాలా అపసవ్యంగా ఉంటుంది. ఎందుకనగా, ఈ University లో చాలాఎక్కువగా చదువుకొన్నటువంటివారు, Professors, ప్రపంచంలో ఉండే డిగ్రీలన్నీ పొందినటువంటివారు, గొప్ప పేరుపొందినటువంటి మహానుభావులు కూర్చొన్నప్పుడు, వారిమీద ఏలాటి academic qualifications లేనివారును, విద్యారంగంలో ఏలాటి అనుభవం లేనివారును అధ్వర్యంవహించవలెనంటే, చాలా అన్యాయంగా ఉంటుంది. ఇదివరకు ఈ ఆంధ్రయూనివర్శిటీ చాలా ఉత్కృష్టస్థాయిలో ఉంటూవచ్చింది. చాలా ప్రఖ్యాతివహించినటువంటి, విద్యారంగమున అగ్రస్థానము వహించినటువంటి, Dr. రాధాకృష్ణగారు, రామలింగారెడ్డిగారు, [illegible]గారు మొద

లైనటువంటి ప్రముఖులు Vice-chancellors గా ఉన్నారు. ఈ యూనివర్సిటీయొక్క ఉత్కృష్టతనుబట్టే ఇతరరాష్ట్రాలనుంచి మన యూనివర్సిటీకి అనేకమంది వస్తున్నారు సాధారణంగా యూనివర్సిటీయొక్క ఉన్నతస్థాయిని, standard ను బట్టి, ఆ యూనివర్సిటీకి ఇతరచోట్లనుండి విద్యార్థులు వస్తూవుంటారు. ఇప్పుడు Benares Hindu University కి అనేకమంది చదవడానికి వెళ్లుతున్నారంటే, దానియొక్క ఉన్నతస్థాయిని, standard బట్టి పోతారు. కాబట్టి యీ యూనివర్సిటీలపై ఆధ్వర్యమువహించవలసినవారు విద్యారంగములో ప్రవీణులై యుండవలసిన అవసరం ఉన్నది. వీటికి రాజకీయాలకు ముడిపెట్టకూడదు. ఎవరో ఒకరు పత్రికలలో వేశారట - ఈ యూనివర్సిటీభవనాలలో రాజకీయాలు తెచ్చి పెట్టి అల్లకల్లోలం చేస్తూయున్నారు " అని. దీనివల్ల ఈ యూనివర్సిటీవాతావరణం అంతా చెడిపోతున్నదని వ్రాశారట. కాని గవర్నరు Chancellor గా ఉండడంవల్ల, Vice-chancellor ఈ విషయంలో ఏమి అనడానికి అవకాశంలేదు. క్రిష్ణారావుగారు చెప్పినట్లు మనమందరము రాజకీయజూదగాళ్ళము అనడంలో నాకేమి అభ్యంతరంలేదు. ఎందువలెనంటే, మనము 3 ఏళ్లకొకమారి, 5 ఏళ్లకొకమారి పందెములువేసుకొంటూయుంటాము, అంతేకాదు రోజూకూడ పందెములువేసుకొంటూనే యుంటాము. కనుక ఇటువంటిరాజకీయాలను, ప్రశాంతమైనవిశ్వవిద్యాలయాలలో తెచ్చి పెట్టవద్దని మనవిచేస్తున్నాను. కలకత్తాయూనివర్సిటీకి అంతమంచి పేరువచ్చిందంటే, Sir Astosh Mukherjee గారు Vice-Chancellor గా ఉండినందువల్లనే; కనుక యూనివర్సిటీనాయకులనుబట్టి దానికి స్థాయి ఏర్పడుతుంది. అంతేకాని రాజకీయ ప్రవీణులను ఇందులో తెచ్చి పెట్టి అధికారాన్ని చెలాయించడం విశ్వవిద్యాలయఉన్నతికి ఏమాత్రం తోడ్పడకపోగా, చాలా అపసవ్యంగా ఉంటుంది. పూర్వము I. C. S. Officers గాను, Collectors గా రాదలచుకొన్నవారు Oxford University లో చదివేవాళ్లు అప్పుడు అక్కడ వీరినిపరీక్షించేందుకు India House ఒకటి ఉండేది. వారి progress గురించి వారు daily progress report ఇవ్వాలి. ఎందుకంటె మనమీద అధికారాన్ని చెలాయించేందుకు వారికాలాంటిశిక్షణ యివ్వబడుతుంది. మన విశ్వవిద్యాలయాలపైనకూడ ఆ విధంగా రాజకీయఅధికారాన్ని చెలాయించడం మంచిదికాదు.

ఈ బిల్లునుబట్టి మనము గవర్నరును విశ్వవిద్యాలయమునకు అగ్రస్థానములో కూర్చుండపెట్టడమువల్ల మన స్వాతంత్ర్యమును కోల్పోతున్నాము. మనకు సంతంత్రముండదు. అందువల్ల మనకు ఛాన్సలరుగా Chief Justice of the High Court వుంటే మంచిది. వీరు సాధారణవ్యక్తిగావుండరు. విద్యావేత్తగాను, ప్రవీణుడుగాను వుంటారు. Chief Justice గాని, లేక Retired Chief Justice గాని, ఎవరైనా సరే, మంచి విద్యావేత్తగా చూచి ఆయనను Chancellor గా చేస్తే బాగుంటుంది అని నేను మనవిచేస్తున్నాను. ఈ విషయము శ్రీ పట్టాభిరామారావుగారికి తెలియనిదికాదు. వారుకూడా కొంతమట్టుకు విద్యలో distinctions వున్నవారు, Academic Council లోను, సిండికేటులోను వుంటున్న

[Sri N. V. L. Narasimha Rao] [31st May 1954

వారు. దీనియొక్క ప్రాశస్త్యము వారికి తెలియకపోలేదు. అటువంటివారే యింకను యీ గవర్నరువ్యామోహము పెట్టుకుంటూ, యీ గవర్నరునే మనకు Chancellor గా వుండా లంటూంటే దీనిలో అర్థము ఏమివుండదు. పూర్వము రాధాకృష్ణగారుకూడా వారి రిపోర్టులో వ్రాశారు. వారు Vice-chancellor గా వున్నప్పుడు గవర్నరుగారు Chancellor పదవిలోవుండేవారు. Chancellor అయిన వారు మనదేశపరిస్థితుల కనుగుణంగావుండేవారు కావాలని వ్రాశారు. గవర్నరుగావచ్చేవారు ముందు ఇంగ్లీషులో ఆలోచించి, తరువాత తెలుగులోమాట్లాడడము జరుగుతున్నది.

అందుచేత మనము పూర్వపుదృష్టితో ఆలోచించినప్పుడు గవర్నరుభయముకాని మరొకరిభయముగాని మనకు ఆవసరములేదు. ఇందుకుగాను మన విశ్వవిద్యాలయాలు సర్వ స్వతంత్ర సంస్థలుగా పనిచేయాలంటే నేనొక సూచనచేస్తున్నాను. ఛాన్సలర్ మనకు,ఒక్క కాన్వోకేషను అధ్యక్షులకుమాత్రమే ఆవసరము కాబట్టి, గవర్నరుబదులు Chief Justiceను గాని, Retired Chief Justice ను గాని, విద్యావేత్తగా చూచి ఛాన్సలరుపెట్టితే బాగుంటుంది ఇంకొకకారణముకూడ చెబుతున్నాను. ఇప్పుడు మనకు రెండు విశ్వవిద్యాల యాలు ఏర్పడబోతున్నవి. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి గవర్నరు Chancellor గా వున్నారు. తిరుపతివిశ్వవిద్యాలయానికి గూడా అదేగవర్నరును పెట్టడమనేది, ఎట్లావున్నదంటే, ఒక ఆయనకు యిద్దరుభార్యలున్నప్పుడు యిద్దరిని నిర్వహించడము ఎంత ఇరుకుగావుంటుందో, అదేవిధముగా ఒకేగవర్నరు రెండు యూనివర్శిటీలను నిర్వహించడము కష్టముగదా! ఇద్దరిలో ఎవరినైనా ఒకరిని వదులుకోవలసినస్థితిపడుతుంది. కాబట్టి తిరుపతివిశ్వవిద్యాలయమునకు ఆయనను తప్పించి, ఉన్నతవిద్య నభ్యసించినవారుగావుండే Chief Justice of the High Court ను ఛాన్సలరు పెట్టుదామని అంటున్నాను. ఈ కారణములచేత నా యొక్క amendment ను ఒప్పుకోవలసిందిగా సభ్యులకు విన్నవిస్తున్నాను.

The ammendment was duly seconded.

Sri K. Varadachari :— ఉపాధ్యక్షా! నరసింహారావుగారు ఎప్పుడు ఏది చెప్పినను చాలా తమాషాగా వుపమానాలతో వుపన్యసిస్తువుంటారు. వారు ముఖర్జీగారు Chancellor గా వున్నారని చెప్పారు. వారు Chancellor గా ఎప్పుడువున్నారో నాకు తెలియదు. వారు Vice-chancellor గా మాత్రమే వున్నారు. గవర్నరుకు మన తెలివితేటలు అడ్డుపడుతున్నట్లుగా కనబడుతున్నది. రాజకీయంగా గవర్నరు పనికిరాడు అనిచెప్పి, Chancellor పదవికి వేరేమార్పు తీసుకురావాలని నరసింహారావుగారు అంటున్నారు. అయితే ఒకవిషయము ఆలోచించవలసియున్నది. Chief Justice of the High Court పదవి President గారి క్రిందవున్నది. వారి అనుమతి అవసరమని సభ్యుడు గుర్తించినట్లులేదు. వారు అనుమతియివ్వకపోతే, మరెవ్వరిని పెట్టదలచారు? గవర్నరుగారుకూడా President క్రిందనే పనిచేస్తున్నారు. సాధారణముగా మంచి culture వున్నవారికే గవర్నరు [illegible] దిగాని పదవులు [illegible]

లను ఎక్కడకూడా గవర్నరుపదవులకు పంపడములేదు. కాబట్టి గవర్నరుగావుండేవారు culture లేనివారు వస్తున్నారుగనుక మరొకరిని పెట్టుదాము అనేభావము బాగావుండలేదు. పైగా ఇద్దరుభార్యలు ముగ్గురుభార్యలు, అనే ఉపమానాలను తెచ్చి యీ సభలో ఉపయోగించటానికై యిక్కడ చెప్పుచున్నట్లుగా కనబడుచున్నదేగాని మరేమి కనబడదము లేదు. నరసింహారావుగారి సవరణ త్రోసి వేయవలసిందిగా కోరుతున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah — ఉపాధ్యక్షా! Sri N. V. L. Narasimha Rao గారి సవరణను నేను బలపరుస్తున్నాను. ఈ విశ్వవిద్యాలయములలో విద్యావిస్తరణ కనుగుణంగావుండేపద్ధతులు మనకు నిజంగా కావాలంటే, ఇందులోకి రాజకీయకారణాలు తీసుకొనిరాకుండావుండటము బాగుంటుందని నా అభిప్రాయము. Vice-Chancellor, Pro-Chancellor and Chancellor అని మూడు పదవులు యీ విశ్వవిద్యాలయాలకు సంబంధించినవిగా కనబడుతున్నవి. ఈ పదవులను నిర్ణయించేటప్పుడు, Vice-chancellor ను ఎన్నుకునేసంగతిలేదు. అంతా మనమే నిర్వహించుకుంటున్నామని అనటానికి వీలులేదు. Pro-chancellor పదవి విద్యాశాఖమంత్రిగారికి వుండాలంటున్నారు. Chancellor దాకా వచ్చేటప్పటికి, యిది గవర్నరుచేతుల్లో వుండాలని అన్నారు. అంటే యీ యూనివర్శిటీనెత్తిన గవర్నరు కూర్చోవడము జరుగుతున్నది. అందువల్ల Executive side అంతాకూడా గవర్నరే నిర్వహిస్తున్నారన్నమాట. ఏది నిర్ణయంచేయవలసివచ్చినను, గవర్నరు అనుమతికి పంపించడమవుతున్నది. గవర్నరు అనుమతికి ప్రతివిషయము పంపకుండా స్వతంత్రించి పనులు జరుపుకునేటట్లుగా విశ్వవిద్యాలయములు నిర్వహింపబడాలని నా అభిప్రాయము. ఇంతవరకు గవర్నరు ఒక Executive Head గాను, Pro-Chancellor గా వుండే విద్యాశాఖమంత్రి ఒక Executive Head గాను, administration కు Vice-chancellor ఒక Executive Head గాను వుంటున్నారు. అంటే విశ్వవిద్యాలయముయొక్క పనులు ముగ్గురిచేతులమీద నడపబడుతున్నది. ఇప్పుడువచ్చే గవర్నర్లు కొంతమంది రాను రాను ఏవిధమైన academic qualification లేకుండా వస్తున్నారు. విద్యావేత్తలమధ్య Convocation జరిగేటప్పుడు సరియైన academic qualification లేని గవర్నరుచేత convocation జరిపించడము చాలా అసహజముగావుంటుంది గనుక, నరసింహారావుగారి సవరణ చాలా ఉపయోగమయిందని నా అభిప్రాయము. ఇటువంటివిషయములలో గవర్నరుయొక్క నామినేషన్ విశ్వవిద్యాలయములమీద లేకుండావుంటే బాగుంటుంది. వైసుఛాన్సలరు సంపూర్ణ అధికారిగావుండి, స్వతంత్రాధికారిగా పనిచేస్తేనే విశ్వవిద్యాలయము ముందుకురావటానికి అవకాశముండగలదు. గవర్నరు influence యీ Vice-chancellor మీద వుండరాదు. ఆ విధంగావుంటే చాలా క్లిష్టపరిణామాలకు దారి తీస్తుంది. తిరుపతివిశ్వవిద్యాలయానికి ప్రప్రథమంగా గవర్నరునే Chancellor గా ఏర్పాటుచేసుకునేబదులు హైకోర్టు ప్రధానన్యాయమూర్తిని ఏర్పాటుచేస్తే, హైకోర్టు

ప్రధానన్యాయమూర్తి highly educated వ్యక్తిగా వుండుటవలన, విశ్వవిద్యాలయము యొక్క కీర్తిప్రతిష్టలకు హానికలుగ నేరదు. కాబట్టి యీ గవర్నరును ఛాన్సలరుగావుంచేపద్ధతి ఎత్తివేయాలని నా అభిప్రాయము. నూతన set-up లో యీ సవరణప్రకారము ప్రధాన న్యాయమూర్తిని ఛాన్సలరుగా వేయటానికి వీలుగావుండే యీ సవరణను నేను బలపరుస్తూ శ్రీ నరసింహారావుగారి సవరణను అంగీకరించాలని మనవిచేస్తున్నాను.

Sri K. Krishna Rao :— ఉపాధ్యక్షా! నేను నరసింహారావుగారి సవరణను బలపరుస్తూమాట్లాడుతున్నాను. మంత్రి పట్టాభిరామారావుగారు విశ్వవిద్యాలయములో రాజకీయాలను ప్రవేశపెట్టుతున్నారు. గవర్నరు ఛాన్సలరుగావుండడమువల్ల విశ్వవిద్యాలయములలో అనేక క్లిష్టపరిస్థితులు ఏర్పడుతున్నవని వారుగ్రహించాలి అంటున్నాను. Travancore University లో Chancellor యొక్క పెత్తనము వుండడమువల్ల, చాన్సలరును కొంతమంది ప్రొఫెసర్లు Soviet Union కు అనుకూలంగావుండడమువల్ల, వారిని తీసివేయడము జరిగింది. ఆంధ్రయూనివర్శిటీ లైబ్రరీలో మొన్నటివరకు Genetics, Biology Astronomy ని గురించి అనేక పుస్తకాలువుండేవి. అవి అన్నియు యిప్పుడు యి లైబ్రరీలో లేకుండా ఏమైపోయినవో తెలియడములేదు. Russia వారు, అక్కడి పరిస్థితులకు సంబంధించిన పుస్తకాలు, Scientific development ను గురించిన పుస్తకం ఒకటీగూడ కనబడడములేదు American University లో ఎంతో ఉన్నతవిద్య నేర్పుతున్నారు ఆ స్థాయిలో మన University లో గూడా విద్యనేర్పవలసియున్నది. మనకు యిక్కడ science లో development అనేది కనబడడములేదు. ఇక్కడ మనవాళ్లు అంతా అమెరికన్‌భక్తులుగా తయారవుతున్నారు.

రెండవది, ఇక్కడవున్న professors ను United States of America కు పంపటంజరుగుతోంది. అక్కడకు యిక్కడకు సంబంధాలుపెట్టుకోవటం జరుగుతోంది. రాజకీయంగా వైజ్ఞానికంగానేగాక సోవియట్‌యూనియన్‌లో పరిశ్రమలు, పరిశోధనలు, cultural developments బ్రహ్మాండంగా పురోగమిస్తున్నాయి.

Affiliated Colleges నుండి professors ను కొంతమందిని,వారు కమ్యూనిస్టులకు అనుకూలంగావున్నారనే కారణం చేత తీసివేస్తున్నారు. ఇది మన ఆంధ్రదేశంలోనే కాదు, మద్రాసురాష్ట్రంలోనేకాదు, Travancore-Cochin State లో గాని ప్రతిచోట యీ విధంగాచేయటం జరుగుతోంది. Students మీద వొత్తిడితెస్తూ, వారియొక్క scientific and cultural development ను curtail చేయటం జరుగుతోంది. ఇది కేవలమూ, Chancellor ను నెత్తినపెట్టుకోవటంవల్ల వచ్చినఫలితం. ఎన్నోచోట్ల యివి జరుగుతున్నాయి. ఇవ్వాళ మనం యీ Chancellor యొక్క పెత్తనం విశ్వవిద్యాలయాలలో తీసివేసి, ఒక academic atmosphere ను తీసుకొని వచ్చుటకు ప్రయత్నముచేద్దాము. లైబ్రరీలోకి కొరతలు రాకుండా వుంటుంది. Chancellor యొక్క పెత్తనం తీసివేయటం చాలా అవసరం.

Sri K V Ramesam — అధ్యక్షా.

Deputy Speaker — మీరు మాట్లాడుతున్నారా? నేను నాగిరెడ్డిగారిని పిల్చాను.

Sri K. V Ramesam — నాకు chance యిస్తారేమో అని.

Sri T. Nagi Reddi — అధ్యక్షా! ఇది చాలా ముఖ్యమైన clause ఈ clause ను move చేసిన శ్రీ నరసింహారావుగారి arguments తో అంగీకరించనుగాని, వారు move చేసిన clause ను అంగీకరించటం మాత్రం న్యాయమని అనుకొంటున్నాను. చాన్సలరు విశ్వవిద్యాలయానికి కొంతమందిని nominate చేయవలసిన అధికారి ఆయన యీ University కి అంతటికి పెద్ద. ఆయన వుంటే, ఆయనే senate సమావేశాలకు అధ్యక్షత వహించటం జరుగుతుంది. సాధారణంగా వారు సమావేశాలకు రారు అనే ప్రతీతి వున్నది.

ఇంకొక amendment ను మంత్రిగారు యిచ్చారు. అది Vice-chancellor గారిని Chancellor గారే nominate చేయాలి అనే amendment. Chancellor అనేవ్యక్తి చాలా ప్రముఖమైనవ్యక్తి. రాజకీయాలకు దూరంగావుండాలనే సమయంలో Chancellor ఎవరికిదగ్గరగావుంటాడు అని ఆలోచిస్తే, Tresury Benches కు దగ్గరగా వుంటాడు అని విశదమవుతుంది. కాబట్టి Tresury Benches కు ప్రక్కనే యెల్లకాలం వుండటం అలవాటు Tresury Benches వారు యెవరినైనా nominate చేయవలసివుంటే, యింకెవరిజోక్యం అగత్యంలేదు. రాజకీయాలకు దూరంగా వుండేవ్యక్తి, legal matters లో ఆరితేరినవ్యక్తి అయిన ఒక Chief Justice ను Chancellor గా వుండటం మంచిదని చెప్పటంలో తప్పేమీలేదు. అది సక్రమమైనపద్ధతి. కాని ఎక్కడాలేనిది మన University లోనే ప్రారంభిద్దామా? అనేది ఒక point. న్యాయంగా ఆలోచిస్తే Chancellor అయినటువంటి వారుగా రాజకీయాలతో యెంతమాత్రమూ నిమిత్తములేని Chief Justice ను వుంచటం సక్రమమని నేను భావించుచున్నాను. శ్రీ N. V. L నరసింహారావుగారు మాట్లాడుతూ యీ కాలంలో గవర్నర్లు చదువుకొనివారుకూడా వస్తున్నారనిచెప్పారు. తెలివైనవారు M A. లేక M Sc. pass అయినవారు రావటంలేదు. చదువుకొన్నవారిమధ్య విశేషంగా విద్యలేనివారిని కూర్చోపెడితే అది యెంతమాత్రం బాగుండదు. నాకన్న చదువు తక్కువవారిని చూచాను వారు రాజకీయాలలో మనలను దిగ్భ్రాంతి చేసినవారు వున్నారు. కాబట్టి Degree holders అంటే, మనం కొంచెం జాగ్రత్త పడాలి. ఏమైనప్పటికి విశ్వవిద్యాలయాలలో రాజకీయాలను ప్రవేశపెట్టకుండావుంటే మంచిది.

రెండవది Chancellor గా వచ్చేవారు, ఏ రాష్ట్రంవారైనా అవవచ్చును. వారు senate మొదలైనవాటికి కొంతమందిని nominate చేయవలసివస్తుంది. ఆయన యెవరిని

nominate చేస్తారు అంటే శ్రీ S. B. P. Pattabhirama Rao గారు చెప్పినవారినే nominate చేస్తారు. అంతే జరుగనున్న పద్ధతి రేపు ప్రొద్దుట Vice-chancellor ను nominate చేయాలంటే వారు మంత్రిగారికే చెప్పుకోవాలి. అట్లావుంది కాబట్టి, శ్రీ N. V. L. నరసింహారావుగారు తెచ్చిన సవరణను మంత్రివర్గం జాగ్రత్తగా ఆలోచించవలసినదని చెబుతున్నాను. ఈ విధమైన అభివృద్ధికరమైన మార్పు మనచట్టంలో వుండటం కీర్తికి, ప్రతిష్ఠకు, గౌరవమునకు కారణము అవుతుంది.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— అధ్యక్షా! శ్రీ N. V. L. నరసింహారావుగారు యేమిచెప్పినా వారు క్లిష్టపరిస్థితులను తీసుకువస్తారు. University లో మేము యిద్దరమూ వున్నాము ఆయన యేవిషయంపై మాట్లాడినా, వారు వారికిరావలసినదానికి చాలా పట్టుపడతారు. వారు Criminal Lawyer. అందులోనూ సుప్రసిద్ధ Criminal Lawyer. అసలువిషయం యేమిటంటే Chancellor గా Governor వున్న place లో Chief Justice ను గాని, Retired Chief Justice ను గాని వేయమని వారు అడిగారు. ఇప్పుడు జరుగుతున్నవిధానం అది కాదు. అట్లావేయటంలో రెండు చిక్కులు వున్నాయి. మొదటిది, Chief Justice ను వేయడానికి President of the Indian Union యొక్క అనుమతిని తీసుకోవాలి. ఆయన అనుమతియిస్తారో లేదో తెలియదు. రెండవది, Andhra University లో Chancellor గా యిప్పుడు మన Governor గారే వున్నారు. ఐక్య మద్రాసురాష్ట్రంలో వున్నప్పుడు మూడు యూనివర్శిటీలకు గవర్నరే ఛాన్సెలరుగావున్నారు. ఆయనే Chancellor గా ఆ మూడు Universities నడుస్తూండేవి. కేవలం దేనికైతే వాదులాడుతున్నామో, దానికి tradition నా అభిప్రాయాన్ని సమర్థిస్తోంది. ఒకరాష్ట్రంలో రెండు Universities వున్నప్పుడు, యింతవరకూ Traditional గా Governor నే Chancellor గా పెడుతున్నారు. ఆ విధంగా చేయకపోతే, Universities యొక్క administration గాని, policy గాని ఆ ప్రాంతాలు రెండు విడిపోతాయేమో అనే అనుమానాలు కలుగజేస్తారు. అందుచేత, ఒక విశ్వవిద్యాలయానికి Governor ను, ఆ రాష్ట్రంలోనేవుండే యింకొక University కి Chief Justice ను, Chancellor గా చేస్తే, దానివల్ల యేదైనా దృక్పథంలో తేడావస్తే, రెండు Universities లోనూ వ్యత్యాసాలు తప్పకుండావస్తాయి. అందువల్ల నేను యెరిగివున్నంతవరకు ప్రభుత్వానికి సంబంధించివున్న గవర్నరే చాలా నిష్పాక్షికబుద్ధితో అన్నిటినికూడా చూస్తున్నారు.

అందుచేత ఇది జరుగుతుందా అది జరుగుతుందా అనే అనుమానంలో పడ్డం మంచిది కాదు. గవర్నరు పదవులున్నవారు అయినా కాకపోయినా ఆ పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా బాధ్యతలను నిర్వహిస్తారనే అనుకోవాలి. కాబట్టి శ్రీ నరసింహారావుగారికి అటువంటి అనుమానం ఏమీ అక్కరలేదు. గవర్నరు ప్రత్యేకించి తన power ను ఉపయోగిస్తారనికూడా అనుకోనక్కరలేదు. Vice-chancellor తో సంఘర్షించే పనినైనా

చేస్తారు. గవర్నరు ఛాన్సలరుగా ఉండడంవల్ల విశ్వవిద్యాలయానికి లాభం ఎక్కువ ఉంటుంది. ఇప్పుడు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉంది. ఆ మధ్య శ్రీ దేశ్‌ముఖ్ దంపతులు వచ్చినప్పుడు Geo-physics laboratory ఒకటి open చేయబోతున్నట్లు వారు చెప్పారు. ఇండియాలో మొత్తంమీద ఒక కేంద్రాన్ని open చేస్తాం, అది ఎక్కడో పెడతాం అని చెప్పారు. దానిమీదట ఇండియాలో పెట్టినటువంటి ముఖ్యమైనసంస్థలు ఆంధ్రదేశంలో ఏమీ లేవు. కాబట్టి ఈ కేంద్రాన్ని ఆంధ్రదేశంలో పెడితే ఆంధ్రదేశానికి లాభంచేసినవారు అవుతారని మేము చెప్పాం. గవర్నరుగారుకూడా దానివిషయంలో వారికి చెప్పారు, అది ఆలోచనలో ఉంది. ప్రెసిడెంట్‌తో కొంచెం డైరెక్టుగా పనిచేసేవారు కాబట్టి ఆయనకు కొంచెం pull ఉంటుంది ప్రత్యేకించి Chief Justice అయితే అంత pull ఉండదు. కాబట్టి ఈ విషయం మట్టుకు గవర్నరుకు వదలిపెట్టడం మంచిది. శ్రీ నరసింహా రావుగారు తమ ప్రతిపాదనను ఉపసంహరించుకొని ఉన్న ప్రకారం చేస్తే బాగుంటుందని వారిని కోరుతున్నాను

Sri Pillalamarri Venkateswarlu :— మంత్రిగారు రెండు యూనివర్శిటీలకు గవర్నరే ఛాన్సలరుగా ఉంటే బాగుంటుందని చెప్పారు. మన ఆంధ్ర యూనివర్శిటీకి ప్రో ఛాన్స్‌లర్‌గా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నటువంటి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉంటున్నారు. కాబట్టి దీనికికూడా శ్రీ గోపాలరెడ్డిగార్ని ప్రో ఛాన్స్‌లర్‌గా పెట్టుకుంటే బాగుంటుందేమో !

The Hon Sri S B P. Pattabhirama Rao :— ఈ విషయం Select Committee లో కూడా అడిగారు. కొంచెం కొంటెతనంగా వారి ప్రశ్నలన్నీ ఉంటాయి. ఈ మాట ఉపయోగించినందుకు వారు ఏమీ అనుకోవద్దు. (నవ్వు)

Sri Pillalamarri Venkateswarlu :— ఇక్కడ objectionable language ఉపయోగించారు. దాన్ని ఉపసంహరించుకొని సరైన సమాధానం చెప్పమని కోరుతున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— ఏమిటి అడిగారు ? (నవ్వు)

Sri Pillalamarri Venkateswarlu :— Bill లో ప్రోచాన్స్‌లర్‌గా మన పట్టాభిరామారావుగారు ఉండాలని ఉంది. ఆంధ్రయూనివర్శిటీకి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రోఛాన్స్‌లర్‌గా ఉన్నారు. అలా కాకుండా రెండింటికి ఒక్కరే ఉంటే బాగుంటుంది కాబట్టి, ఆంధ్రయూనివర్శిటీ వైస్‌ఛాన్స్‌లర్ గారికి, తిరుపతియూనివర్శిటీ వైస్‌ఛాన్స్‌లర్ గారికి తగాయిదాలు లేకుండా ప్రోఛాన్స్‌లర్‌ను, ఛాన్సలరును రెండుయూనివర్శిటీలకు ఒక్కరినే పెడితే బాగుంటుంది కదా అని.

The Hon Sri S B. P Pattabhirama Rao :— ఎడ్యుకేషన్ మినిష్టరు ఎవరైతే వారు ప్రోఛాన్స్లర్ గా ఉండుట మద్రాసుయూనివర్శిటీలో ఉన్న సంప్రదాయం. ఆంధ్రయూనివర్శిటీ సంప్రదాయం ఏమంటే Chancellor ఎవరిని నామినేట్ చేస్తే ఆయన Pro-chancellor అవుతారు. అది వైస్ ఛాన్స్లర్ రికమండేషన్ మీద జరుగుతుంది. అక్కడ ఈ గొడవ లేకుండా ఈ పద్ధతి అవలంభించాం. ఇప్పుడు వారుచెప్పింది ఎట్లా ఉందంటే, రెండు హైస్కూల్సు ఉంటే, ఒకటి డిస్ట్రిక్టుబోర్డుచేతులో ఉండవచ్చు, ఇంకొకటి ఇంకొకరి చేతులో ఉండవచ్చు. కాని రెంటికీ Head-Master గా ఒకరినే వేయాలంటే ఎలాగ? అందుచేత ఇది మనకు తెలియవలసినవిషయం. కాబట్టి Chancellor ఒకరు, రెంటికీ ఇద్దరు వైస్ ఛాన్లర్ లు, ఇద్దరు ప్రో ఛాన్స్లన్సర్ లు ఉంటారు. కాబట్టి శ్రీ నరసింహారావు గారిని సవరణను ఉపసంహరించుకోమని మరీ మరీ కోరుతున్నాను.

Sri N. V. L. Narasimha Rao — ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఇది కొంచెం నవీనమైనపద్ధతి. తమరంతాకూడా కొంచెం ఆలోచించుకుంటె బాగుంటుంది. ఇప్పుడు నా సవరణను అంగీకరిస్తే, రేపు మేము గుంటూరుయూనివర్శిటీ అనేదాన్ని పెట్టబోతే దానికైనా ఉపయోగపడుతుంది. కాబట్టి Chancellor గా Chief Justice ఉండడానికి అప్పుడైనా దానికి అలవాటుపడి ఓటుచేయడానికి వీలుంటుంది. మీటర్ గేజ్ కి బ్రాడ్ గేజ్ కి ఎంత తేడా ఉందో గవర్నర్ కి, ఛీఫ్ జస్టిస్ కి అంత తేడా ఉంటుంది. మన కర్నూలుకు, గుంటూరుకు కూడా మీటర్ గేజ్ తప్ప బ్రాడ్ గేజ్ తెలియదు (నవ్వు). కాబట్టి దాన్ని ఓటుకు పెట్టమని కోరుతున్నారు.

The Hon Sri T. Viswanatham :— సవరణను ఓటుకుపెట్టవలసివస్తే శ్రీ నరసింహారావుగారు కొంచెం దాన్ని మార్చుకోవాలి. Chief Justice ఉండాలా లేక retired Chief Justice ఉండాలా అనేది చెప్తే, దానిమీద ఓటుకుపెట్టవచ్చు.

The Hon. Sri N. Sanjeeva Reddi :— వారేదో సరదాకి పెట్టమన్నట్టున్నారు. (నవ్వు)

Sri N. V. L. Narasimha Rao .— ఇది సరదాకు పెట్టాలన్నాననేది చాలా విచారకరమైనవిషయం. నేను అవసరమైనప్పుడు మాట్లాడుతాను. అనవసరమైనప్పుడు మాట్లాడను. మనం ఏవిధంగా అర్థంచేసుకుంటే ఆ విధంగా ఉంటుంది. దానిలో వున్న అర్థాన్ని చూడలేనివాళ్లకు ఏదోలాగ ఉంటుంది. న్యాయంగా ఆలోచిస్తే దానిలో విశిష్టత ఉంది. Retired Chief Justice కావాలా లేక Chief Justice కావాలా అంటే Chief Justice అని చెప్తున్నాను. ఆ విధంగా నేను సవరణను move చేస్తున్నాను.

"The Governor of Andhra" అనకుండా దానికిబదులు "The Chief Justice" అని పెట్టమంటున్నాను.

Sub-clause (1) లో Governor of Andhra అని ఉన్నచోట, Chief Justice అనేమాటలు చేర్చాలి అని. "The Governor of Andhra shall be the Chancellor" అన్నచోట దానికిబదులు The Chief Justice shall be the Chancellor అనేది చేర్చాలి అని.

In view of what Mr. Viswanatham said I move the amendment as follows:—In sub-clause (1) for the words "Governor of Andhra" substitute the words "Chief Justice"

The Hon Sri T. Viswanatham — పట్టాభిరామారావుగారు, Rules ప్రకారం President directions. ప్రకారం మనం యిక్కడ Chief Justice ను Chancellorగా చేయడానికి వీలులేదు అని ఇంతకుముందు చెప్పారు Chief Justice గారు Chancellor కావాలంటే President యొక్క permission కావాలి. President అనుమతిలేనిదే High Court Judge కాని, ఏ Chief Justice కాని ఏ ఇతరపని చేయడానికి వీలులేదు. ఈ విషయం గమనించవలసినదని నేను మనవిచేస్తున్నను.

The Hon. Sri S. B P. Pattabhirama Rao — కొంచెం జాగ్రత్తగా ఆలోచించాలని కోర్తున్నాను. నాకు ఈ Judges విషయంలో అనుభవం ఉంది. ఒక జడ్జిని రామమూర్తికమిటీలో వేయడం జరిగింది. అందుకు President అనుమతిని ముందుగా పొందలేదు. అసలు President ముందుగానైనా ఏమీ permission యివ్వలేదు. ఆ విధంగా President యొక్క permission లేకపోవడంవల్ల, చాలా బాధపడవలసి వచ్చింది. అనవసరంగా కాలహరణం అయిపోయింది. అందువల్ల ఈ విషయంలోకూడా అలాగే President అనుమతివస్తుందని మమ్మల్ని సందిగ్ధావస్థలో పెట్టడం జరుగుతుంది. ఈ విధంగా President యొక్క permission రాకుండా, Chief Justice ను Chancellor గా చేసి సందిగ్ధావస్థలో పెట్టడం మంచిది కాదు. అందుచేత నేను నరసింహారావుగారిని మరల, దీనిని ప్రస్తుతం చేయడానికి వీలులేదని, అందుచేత దీనిని press చేయవద్దని కోర్తున్నాను.

Sri Pillalamarri Venkateswarlu :— ఇపుడు విశ్వనాథంగారు మాట్లాడుతూ constitution లో ఆ విషయం ఉందని చెప్పారు కాని, ఏ section లో వున్నదో చెప్పలేదు. పట్టాభిరామారావుగారు Prohibition Committee కి జడ్జినివేస్తే President యొక్క permission కావలసివచ్చినందువల్ల వారిని కమిటీలో పనిచేయనిస్తామని ఆర్డర్ వచ్చేటప్పటికి చాలా కాలం అనవసరంగా జరిగిపోయింది, అందువల్ల చాలా disadvantage కల్గింది, అలాగే ఇపుడూ జరగవచ్చు, అందుచేత Chief Justice ను President యొక్క permission వచ్చినతరువాత Chancellor గా వేసుకోవాలి అని చెప్పారు. అసలు Judges బైట ఏమి చేయదలుచుకున్నప్పటికీ, President's permission కావాలని Constitution లో ఉందని విశ్వనాథంగారు చెప్పారు. కాని

మాకు Constitution లో ఆ విషయం కనబడలేదు. అందుచేత వారు Constitution లో ఇది ఎక్కడ ఉందో చెప్తే మేముకూడా చూచుకుంటాము.

The Hon. Sri T Viswanatham — నామీద, నేను చెప్పినదానిమీద విశ్వాసం ఉంటే......

Sri Pillalamarri Venkateswarlu .— ఇప్పుడు ఇది మీ మీద విశ్వాస రాహిత్యతీర్మానంకాదు. మీమీద విశ్వాసం లేదనడం కాదు. అది Constitution లో ఎక్కడఉందో చూపించండి. చూపిస్తే దానిని మేముకూడా చదివి తెలుసుకోవచ్చు.

The Hon Sri S. B P. Pattabhirama Rao :— అధ్యక్షా ! అనుభవము ననుసరించి నేను చెప్పాను మీరు దానిని నమ్మాలి. 5 నెలల క్రిందట, రామమూర్తిగారి అధ్యక్షతను ఏర్పరచిన Prohibition కమిటీలో ఒక High Court Judge ని Member గా వేసినపుడు, President యొక్క permission కావాలన్నారు. అపుడు President గారు ఆయనయొక్క extra activities తెలుసుకోవాలని వ్రాశారు. చివరికి ఆ permission రావటం చాలా ఆలస్యమైంది. చాలా precarious position కు drive చేయబడ్డాం. అందువల్ల ఇది చాలాకష్టం. ఇందుకు President యొక్క permisson లేనిదే Chief Justice ను Chancellor గా నియమించటం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

Sri T. Nagi Reddi .— ఈలాంటి కమిటీల విషయంలో వేయడమన్నది వేరు. ఆ కమిటీ దాదాపు public అంతటితోనూ సంబంధించినది. అందులోనూ ఇది Prohibition Committee అవడంవల్ల దీనికి permission అవసరమైంది, permission రావడంకూడా కష్టమైంది. కాని ఇక్కడ వేరు. ఈ post వేరే, Chancellor post అనేటటువంటిది గౌరవప్రదమైనటువంటిది. పనికూడా ఉండదు. Chief Justice ను Chancellor గా చేయడానికి President యొక్క permission ఏమాత్రం కష్టం కుండా వస్తుందనుకుంటాను. ఢిల్లీయూనివర్సిటీకి Chief Justice గారు Vice-Chancellor గా ఉంటున్నాడు. Vice-chancellor అంటే day to day adminis-tiation కు సంబంధం ఉంటుందే; whole time Officer అయినాకాని, Chief Justice కు Vice-chancellor గా ఉండుటకు President గారు permission యిచ్చారు. Chief Justice, Vice-chancellor గా ఉండటానికి permission యిచ్చినపుడు Chancellor గా ఉండటానికిమాత్రం permission యివ్వకపోరని నేను అనుకుంటున్నాను. Vice-Chancellor కు ఎక్కువపని ఉంటుందికాని Chancellor కు అంత ఎక్కువగా పనికుండదు. Vice-chancellor గారు senate సమావేశానికి preside చేయడం, యితర సమావేశాలకు preside చేయడమూ అవసరం. Chancellor మాత్రం సాలుకి ఒకసారి convocation కు అధ్యక్షత వహించవలసి ఉంటుంది. ఈ విధమైనటు

వంటి, ఆక్షేపనికూడా లేనటువంటి post లో ఉండడానికి, Chief Justice కు President అనుమతియిస్తారు. ఈ post కు Vice-chancellor కు ఉన్నంత బాధ్యత లేదనుకుంటాను. ఈ మాత్రం దానికి President గారు objection పెట్టనేపెట్టరు. Chief Justice గారు Vice-chancellor గా ఉన్నపుడు, Chancellor గా ఉండడానికి objection ఉండదనుకుంటాను.

Sri K. Varadachari — ఇది Constitution వరకూ కూడా పోనవసరం లేదు. ఈ బిల్లు పూర్వకంగా ఇక్కడ ఈ 10 వ clause లో...... ....

"The Governor of Andhra shall be the Chancellor. He shall, by virtue of his office, be the head of the University and the President of the Senate and shall, when present, preside at meetings of the Senate and at Convocations of the University. He shall exercise such other powers and perform such other duties as may be conferred on or vested in him by or under the provisions of this Act." అని వున్నది.

Sri T Nagi Reddi — దీనిని తెలుగులో చెప్తే బాగుంటుందనుకుంటున్నాను.

Sri K Varadachari — ఇది చాలా simple English, దీనిని మరల తెలుగులో చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. నాగిరెడ్డిగారికి చెప్పవలసిన అవసరం అసలే ఉండదనుకుంటాను. ఈ చట్టం క్రింద Chancellor కు ఏఏపనులు ఉంటాయో తెలుప బడింది. అసలు ఈ Chancellorగారు University కి Executive Head. ఈ మాదిరి Executive Head గా చాలా responsibility ఉంటుంది. Syndicate, Senates సమావేశాలకు preside చేయడం, కొంతమందిని syndicate కు nominate చేయడం మొదలైనటువంటి బాధ్యతతో కూడుకున్న పనులున్నాయి. దీనికి ఇంతకంటె ఎక్కువ responsibilities ఉన్న High Court Chief Justice ను వేయవలెనని చెప్పడం వల్ల ఇంతకంటె... ..

Sri T. Nagi Reddi: — Chancellor ఎన్నిటికో preside చేయాలన్నారు. ఒకసారి తప్ప Chancellor దేనికైనా preside చేశారేమో వరదాచారిగారు తెలియ జేస్తారా ?

Sri K. Varadachari :— Presiding సమాచారమే మోకాని, ఇది చాలా ప్రధానమైనది. ఈ పదవీనిర్వహణ చాలా సులభమైనదని, అవలీలగా దీనిని నిర్వహింపవచ్చు నని చెప్తున్నారు. కాని ఇది చాలా responsibility తో కూడుకున్నది. Chancellor గారు University కి ఎలాగ Executive Head గా ఉన్నారో అలాగే High Court Chief Justice కూడా అనేకబాధ్యతలుగల Head. అందుచేత అటువంటి High Court Chief Justice గారు Chancellor గా ఉండాలనడం ఏమంత వీలుగానూ, సబబుగానూ లేదని నేను మనవిచేసుకుంటున్నాను.

Sri K V Ramesam - అధ్యక్షా ఈ Chancellor గారు extra-ordinary పరిస్థితులలో senate మొదలైనవాటికి preside చేసి ఏమైనా disputes ఉండేవాటిని set right చేయవలసిఉంది. High Court Chief Justice ను Chancellor గా నియమించడమనేది Constitution ప్రకారం వీలు లేదనుకుంటాను. అందువల్ల President గారి permission అనేది లేకుండానే ముందుగా ఈ క్లాజును ఈ విధంగా సవరించి pass చేసినతరువాత దీనికి President గారు permission యివ్వక పోతే అనవసరంగా ఇది స్తంభించిపోతుంది. అందుచేత నేను నరసింహారావుగారిని, దీనిని withdraw చేసుకోవలసిందిగా కోరుతున్నాను. Constitution మారినపుడు Act ను change చేసుకోవడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను.

Sri N. V. L. Narasimha Rao — Withdraw చేసుకొంటున్నానని, లేదనీ, ఓటుకు పెట్టాలనీ, అవసరంలేదనీకాదు; ఇపుడు, ఓటుకు పెడితే పెట్టవచ్చు లేకుంటే పెట్టకపోవచ్చు, This is only a question of principle. అంతేకాని ఓటుకు పెట్టినా పెట్టకపోయినా, అది ఓడిపోయినా నెగ్గినా ఏమీలేదు.

Deputy Speaker — ఈ amendment ను ఓటుకు పెడుతున్నాను.

The question is:— "In sub-clause (1) for the words, "Governor of Andhra," substitute the words "Chief Justice."

The motion was declared lost. A poll was demanded and the House divided thus:—

AYES

1. Sri M. Venkata Subba Reddi
2. " K V S Padmanabha Raju
3 " R. Siddanna Goud
4. " K Venkata Kurmi Naidu
5. " G. Suryanarayana
6. " N. V L Narasimha Rao
7 " S Vemiah
8. " K Krishna Rao
9. " Vavilala Gopalakrishnaiah
10 " M Bapaiah Chowdari
11. " K Pattabhiramaiah
G. C Kondiah
13 T Lakshminarayana Reddi
14 M. Kunne Rao
15. G. Nageswara Rao
16. P. Narasimha Reddi
17 P. Bapu Naidu
18. R. Venkatajagga Rao
19. P. Syamasundara Rao
20. C. Prabhakara Chowdary
21. S. Kasi Reddi
22. D. Lakshmayya

AYES

23 Sri K. Ranga Rao
24 " M Pentannaidu
25. " C Pulla Reddi
26 " G. Bapanayya
27. C. V. K Rao
28 K. Rajagopala Rao
29 D. Seetharamaiah
30 T. Potha Raju
31. P Venkatasiviah
32 Saka Venkata Rao
33. B. Sankarayya
34 G. Rama Rao
35. P. S. Ramachandra Rao
36 K. Subba Reddi
37. G. Anjaneyulu
38. G. Joseph
39. M. Narayanaswamy
40. K. Malakondayya
41. T. Nagi Reddi
42. Pillalamarri Venkateswarlu
43. M. Hanumantha Rao
44. K. Venkaiah

AYES

45. Sri M Veerabhadram
46 ,, G Satyanarayana
47. ,, K Govinda Rao
48 ,, G Yellamanda Reddi
49 ,, V Sri Krishna
50. ,, Chandra Ramalingaiah
51. Sri N. Sivarami Reddi
52 , A. Venkataramaraju
53. ,, V Rama Rao
54. ,, B Lakshminarasa Raju
55. ,, P Rama Rao

Ayes. 55

NOES

1. The Hon Sri T Prakasam
2. ,, N Sanjeeva Reddi
3 ,, K Koti Reddi
4. ,, T Viswanatham
5. ,, D Sanjivayya [Rao
6. ,, S B P Pattabhirama
7. , P. Thimma Reddi
8 Sri P Ranga Reddi
9. ,, P Gopalakrishna Reddi
10 ,, L Lakshmana Das
11 ,, K V Vema Reddi
12. ,, B Krishnamurthy Rao
13. ,, K Varadachari
14. , V C Chudamani Deo
15. ,, P Sangamnaidu
16. ,, H. Ramalinga Reddi
17 ,, P. Satyanarayana Reddi
18. G. Nagabhushanam
19. P. Venkataswami Reddi
20 K Adikesavalu Naidu
21 D Ramabrahmam
22 H. Satyanarayana Dora
23 T C Atchannaidu
24 P. Venkatasubbayya
25 K Shanmugam
26. K Suryanarayana
27 N Sankara Reddi
28. Sri T. N Venkatasubba Reddi
29. ,, Raja Meka Appa Rao
30. ,, T. Mallayya
31. ,, K. Chenchurama Naidu
32. ,, G Sivasankara Reddi
33 ,, S Narayanappa
34 ,, K Santhappa
35 ,, Ch. Indrayya
36 ,, Thota Ramaswamy
37 ,, R B V Sudarsana Varma
38 ,, M Doraikannu
39 , P Gunnaya
40. ,, R Lakshmi Narasimham Dora
41. ,, Y Audinarayana Reddi
42 , K V Ramesam
43 ,, Srungaram
44 , K Veeranna Padal
45. ,, Pragada Kotaiah
46. ,, Raja Sagi Suryanarayana Raju
47 ,, K. Ramaiah
48. ,, Asi Neeladri Rao Reddi
49. ,, Bhojja Appalaswamy
50 , K. Bapanna Dora
51 ,, M Subba Reddi
52. ,, V. Chidanandam

Noes 52

The motion was carried.

Sub clause 1 of clause 10 as amended was put to vote and carried.

Clause 10 as amended was put and carried.

Clause 11 was put and carried.

The Hon. S. B. P. Pattabhirama Rao.— I am not pressing my amendment to clause 12.

Clause 12 was put and carried.

Clause 13 was put and carried.

CLAUSE 14

Sri Vavilala Gopalakrishnaiah:— Sir, I have a comprehensive amendment and I beg to move it. It runs as follows:—

[Sri Vavilala Gopalakrishnaiah] [31st May 1954

The Senate shall consist of the following persons:

The Chancellor, the Pro-Chancellor, the Vice-Chancellor, the Director of Public Instruction, the Director of Medical Services, the Director of Industries, the Director of Agriculture, the Principals of University Colleges, the whole-time University Professors, and other Professors appointed by the University, all heads of the departments, who are not professors, one representative from the teaching staff other than professors and heads of departments, one post-graduate student to be elected by the University Students' Union, the members of the Syndicate who are not otherwise members of the Senate, the Executive Officer of Tirumalai-Tirupatai Devasthanams, five persons elected from among the registered graduates, life members who paid Rs. 50,000/-, five from the Andhra Legislative Assembly members, representatives of the Associations, Panchayats, Municipalicies and other corporate bodies who paid Rs. 25,000.

Deputy Speaker:— It comes under Clause 15. So it is out of order.

Clause 14 was put and carried.

CLAUSE 15

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— I move Clause 15.

Deputy Speaker.— The motion is: Clause 15 do stand part of the Bill.

Sri C. V. K. Rao:— Sir, I move:- In class I. Ex-officio members, delete items 5 to 11."

Ex-officio సభ్యులుగా Director of Agriculture, Director of Industries, Principals, Professors, మొదలైనవారు సెనేటులో ఉంటారని నిర్వచించారు. వీరందరుకూడా ఉద్యోగరీత్యా సెనేటులో మెంబర్లు అవుతారన్నమాట. వారికి వోటింగు హక్కులు ఉంటాయి అన్నమాట. దీనిమూలంగా సెనేటుకు మెంబర్సును ఏర్పాటు చేయడం ప్రజాస్వామికసూత్రాలకు విరుద్ధముగ ఉంది. సర్వసామాన్యంగా ప్రజాస్వామిక సూత్రములద్వారా వోటింగు పెట్టవలెను. లేక nominate చేయవలెను. ఆంధ్రా యూనివర్శిటిలోకూడ ఇదే చిక్కు ఏర్పడుతుంది. ఎక్కువమంది సభ్యులు ఎన్నుకొనబడిన వారు కారు. వారి అభిప్రాయములను స్వేచ్ఛగ వెలిబుచ్చుటకు వీలులేకుండపోతుంది. సాధారణంగా జరిగేసంగతులు సెనేటుకు స్వేచ్ఛగా చెప్పుకొనుటకు వీలులేనిపరిస్థితులలో దాని వ్యవహారాలు జరిగాప్తుందవు. అదేఉద్దేశంతో ఈ చట్టమును నిర్వహించినట్టయితే ఈ విధముగ ఎవరిని పెట్టవలసిన అవసరం లేదు. వైస్ ఛాన్సలరు ఒకరితోనే నడిపించవచ్చును. ఒకసారి

-ఉద్యోగంలో ఉంటున్నవారు, వారు ఎల్లప్పుడు executive ఉద్యోగంలో ఉండే అనర్థక పరిస్థితివస్తుంది. చర్చనీయాంశములు చర్చించుటకు అవకాశములులేకుండాపోతుంది. అది మా అనుభవము. అనుభవముగల Professor లు Principal లు వైస్ ఛాన్సల్లరువద్ద స్వేచ్ఛగాచెప్పుకొనుటకు వీలులేకుండాపోతుంది. వీరు వారిక్రింద ఉద్యోగంలో ఉండుటవలన, వేరేకారణాలవల్ల తమ అభిప్రాయములను చెప్పలేనిపరిస్థితులు ఏర్పడుతున్నాయి సెనేటు sovereign body గ ఉండవలెనంటె దానిలో ఒకటేసూత్రము ఉండవలెను. మద్రాసు యూనివర్సిటీ, ఆంధ్రాయూనివర్శిటీ చట్టముల నమూనాలో మనము తయారుచేస్తే వెనుకకు పోవలసిఉంటుంది. సెనేటుకు వచ్చే సభ్యులసంతా ప్రజలే ఎన్నుకోవలెను, దానికి సంబంధించినవారినే ఎన్నుకోవలెను. Director of Medical Services మొదలు Director of Agriculture వరకు ఎన్నుకోవలసిన అవసరంలేదు

వాండ్లసలహా కావలసివచ్చినపుడు సిండికేటు తీసుకొనవచ్చును, వారియొక్క అనుభవాన్నికూడ మనము తీసుకొనేవాండ్లముకాము. వారికి వోటింగు ఇవ్వవలసిన అవసరం లేదు. Professors, Principals, Syndicate సభ్యులుగా ఉండే విషయంలో వైస్ ఛాన్సల్లరుక్రింద ఉద్యోగులుగా వారు ఉండడంవల్ల స్వేచ్ఛగా అభిప్రాయంచెప్పుటకు వీలు ఉండదు. Professors, Principals మొదలైనవాళ్లకు electoral College ఏర్పరచవలెననిసూచించాను. వారు ఉద్యోగరీత్యా సెనేటులో మెంబర్లుగా ఉంటే వోటింగు హక్కు సబబుగ ఉండదు. సెనేటు సరిగా తనపనిని నిర్వర్తించాలంటే దానికి మనము అవకాశము కలుగచేసినవాండ్లముకాము. ఈ విధముగ వాండ్లను మెంబర్లుగ ఉంచడం సబబుకాదు. మంత్రిగారికి ఎన్నికలు అంటే ఏమి అనుకూలంకాదు. ఎన్నికలలో చాలా పోటాపోటీల మీద గెల్చారు ఆయనకు నమ్మికలేదు ఎన్నికలు లేకుంటేనే బాగాఉంటుందన్న ధోరణిలో ఉన్నారు. ఎన్నికలవల్ల చాలా లాభంఉంది. ఏదిఅయినా ఒకవిషయాన్ని నిర్ణయంచేయవలెనంటే nomination పద్ధతిలో సరిగా చేయలేము; election ఉన్నపుడే సరిఅయిన, నిర్భయమైన, సక్రమమైనధోరణివస్తుంది అని సూచిస్తున్నాను. ఆంధ్రాయూనివర్శిటీ చట్టం నమూనాలోనే ఈబిల్లును తీసికొనిరావడం బాగాలేదు. అందువల్ల క్లాసు 5 నుండి 12 వరకు తొలగించవలెనని, electoral college ద్వారా ఎన్నిక ఏర్పరచమని కోరుతూఉన్నాను.

The amendment was duly seconded.

Sri Vavilala Gopalakrishnaiah :— I have a comprehensive amendment and I move it. It is as follows:

"The Senate shall consist of the following persons:

The Chancellor, the Pro-Chancellor, the Vice-Chancellor, the Director of Public Instruction, the Director of Medical Services, the Director of Industries, the Director of Agricultnre, the Principals of University Colleges, the whole-time University Professors, and other Professors appointed by the University, all Heads of the Departments

[Sri Vavilala Gopalakrishnaiah] [31st May 1954

who are not professors, one representative from the Teaching staff other than professors and Heads of Departments, one post-graduate student to be elected by the University Students' Union, the members of the Syndicate who are not otherwise members of the Senate, the Executive Officer of Tirumalai-Tirupati Devasthanams, five persons elected from among the registered graduates, life members who paid Rs. 50,000/-, five from the Andhra Legislative Assembly members, representatives of the Associations, Panchayats, Municipalities and other corporate bodies who paid Rs. 25,000.

ఇది నా ammendment, ఇది comprehensive గా ఇచ్చాను అని చెపుతూ ఎక్కువ ఉపన్యాసంచెప్పడం లేదు.

Deputy Speaker:— I have already ruled it out of order.

Sri Vavilala Gopalakrishnaiah:— Then, Sir, I move my other amendment, which runs thus, 'Delete entry No. (8) and re-number the existing entries (9) (10) (11) as (8) (9) (10).

Sri S. Vemaiah:— I second it.

Sri K. Krishna Rao — Assembly Rule (61) లో ఈ విధంగా ఉన్నది.—

"If at the time of putting the question on a motion in the vote of the House, the mover of the motion is absent, it shall be considered to have been withdrawn by him."... ....

The Hon Sri T. Viswanatham .— శ్రీ Pillalamarri Venkateswarlu గారు move చేసిన amendment, - వారు యిక్కడ సభలో లేనప్పుడు, అది పోయినట్లే భావించవలెను. వారు, మాట్లాడకపోతే withdraw అయినట్లే. వారితరపున, మరొకరు move చేయడానికి వీలులేదు. అందువల్ల కృష్ణారావుగారు చెప్పిన దానిలో point ఏమీలేదు. అది withdraw అయినట్లే.

Deputy Speaker:— Sri C. V. K. Rao గారి amendment ఒకటి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి amendment ఒకటి - ఈ రెండింటిమీద, శ్రీ పట్టాభిరామారావుగారు మాట్లాడుతారు.

Sri P. V. Sivaiah:— మీారు చెప్పిన మాట, సరిగా వినపడటములేదు. సరిగా తెలియుటంలేదు. నేను మాట్లాడటానికి కనిపెట్టుకొనివున్నాను.

Deputy Speaker:— [illegible] అయితే Minister గారి మాట్లాడటాని [illegible] మాట్లాడిస్తాను.

31st May 1954]

P. V Sivaiah - అధ్యక్షా! విషయం అంతా ఒకటే అను కోండి. కాని కొంచెం భేదంవున్నది C. V K. Rao గారు move చేసిన సవరణలోని ప్రధానవిషయం ఏమంటే—Senate కు నియమింపబడిన "గవర్నింగ్ బాడీ" సరియైనటువంటి పద్ధతులలో University life ను దిద్దేటువంటి body గా వుండవలసివుంటుంది అని మనస్సు సరిగా పనిచేయటానికి atmosphere బాగా వుండాలి. గడచిన సంవత్సరముల్లో Andhra University ఎలా నడుస్తున్నదో చూస్తూనే వచ్చాము. Chanceller, Pro-Chanceller, Vice-Chanceller లు University అధికార్లుగా ప్రతిబాడీలోను వుండటం జరుగుతున్నది. Director of Instructon, Director of Agricuture, వీరు అంతా యూనివర్శిటీలోవుంటూ University affairs మీద చేతులు ఎత్తడంతప్ప మరేమీచేయటం లేదని చెప్పుతున్నాను. Tirupati University కి సంబంధించిన report preparation లో కూడ ఎక్కువగా administration కు సంబంధించిన భావాలుగల వారు చాలా తక్కువగా వున్నారని University ఎట్లా అభివృద్ధి కావాలో, చదువుయొక్క బాగోగులు ఎల్లావుండాలో యిటువంటివాటిని గురించి ఆలోచించటం చాలా తక్కువగా వుంటున్నదనీ మనవిచేస్తున్నాను. ఈ విషయం బాగా ఆలోచించాలనీ, ఏదో 10 రూపాయిలు వస్తాయి" మనకెందుకులే అని అనుకునేటట్లు చేయవద్దని చెప్పటం, వాటిని ఖండించుకోవటం, యీవిధంగా report తయారైంది. అందుకోశం Senate ను University ని తీర్చిదిద్దుతూ చదువులను వృద్ధిచేయటానికి అవకాశాలు కలిగించాలి. Director of Public Instruction మొదలైనవారంతా nominated members గా వుంటే సరిపోతుంది. వీరికి ఓటు హక్కు యివ్వవలసిన అవుసరంలేదు. Electoral college పెట్టడం మంచిదని తోస్తున్నది. ప్రతిప్రిన్సిపాలుకూడ Senate లో వున్నా నాకు ప్రస్తుతానికి అభ్యంతరంలేదు. ప్రొఫెసర్స్, ఎన్నికల ద్వారా వస్తున్నారు. ఒకరినో, ఇద్దరినో మాత్రమే election ద్వారా ఏర్పాటుచేసుకుంటే మంచిదని చెప్పుతున్నాను. వీరంతా ఛాన్సలర్ ఎదురుగా కూర్చుని ఆయన తెచ్చిన ప్రపోజల్సును గురించి బహిరంగంగా తమ అభిప్రాయములను చెప్పటానికి ధైర్యంలేక మనస్సులో పెట్టుకొని ఒప్పుకోవటం జరుగుతోంది. ఈ సంగతి నా అనుభవంలో తెలుసును. వారు చెప్పదలచుకున్నది చెప్పలేరని చెప్పుతున్నాను. అందువల్ల వీళ్లు సెనేట్‌లో members గా వుండటం అవుసరంలేదు. మిగతా వారి విషయంలోగూడ ఇంతే దీనిమూలంగా సెనేట్‌ను packed body గాకుండా చేసినట్లయితే free atmosphere లో University అభివృద్ధి కావటానికి అవకాశాలు వుంటాయి. అందుకోసం, ఈ Senate లో ex-officio membership ను, C. V. K. రావుగారు చెప్పినట్లు, ఆ items నుంచి తొలగించటం చాలా మంచిదనీ, దానివల్ల University బాగా అభివృద్ధి అవుతుందని చెప్పి సెలవు తీసుకుంటున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— అధ్యక్షా! నిజంగా యిక్కడ మనం తిరుపతి University Bill తయారుచేస్తున్నామని అనుకుంటున్నాను.

ఒక చిన్న High School కో Elementary School కో తయారుచేస్తున్నామని అనుకోవటం లేదు. C. V. K. రావుగారు, చాలా సంగతులు తెలిసినవారు. వారు ఒక amendment యిచ్చారు. ఫలాని వారికి సెనేట్ లో వోట్లు చేసేహక్కు ఉండరాదని చెబుతున్నారు. Director of Public Instruction. Director of Agriculture, Director of Medical Services వుండటానికి వీలులేదని చెబుతున్నారు. వీరువుండటం విశ్వవిద్యాలయానికి ఎంతో లాభం. University లో medical course ను మొదలు పెట్టేటప్పుడు Director of Medical Services వుండటం చాలా అవసరం, చాలా లాభంగావుంటుంది. University Senate లో ఉండుటకు "రావు"గారికి, నాకూ అర్థంకవున్నప్పుడు Medical Director వుండటానికి ఎల్లా వీలులేదో తెలియటంలేదు. నేను లేకపోతే University నడుస్తుంది క్రొత్తగా University ఏర్పాటుచేస్తున్నప్పుడు ఇటువంటివారిని వుంచటంవల్ల చాలా లాభంగా వుంటుంది. ఆ విధంగా Madras University నడిచింది. దీనినిగురించి Select Committee లో చాలా తర్జనభర్జనలు చేశాం.

అదేవిధంగా Director of Industries కూడ ఎంతో ఉపయోగంగా ఉంటారు. తరువాత Director of Agriculture ఉన్నారు, రేపు ఒకవేళ Agricultural College పెడతామనుకోండి, ఆయన సలహాలు తప్పకుండా కావలసి యుంటుంది; ఇంకా విచిత్రమైన విషయమేమంటే Principals of the University and the Affiliating Colleges కూడ Senate లో Ex-officio Members గా ఉండకూడదన్నారు. ఇంతకంటె ఘోరాతిఘోరము నాకు మరొకటి కనుపించలేదు. ఒక Principal గా ఉండేఅతను, విద్యానిపుణుడు అయివుండికూడా Senate లో ఉండకూడదంటే, ఇది ఒక పంచాయితీబోర్డు వ్యవహారమనుకొన్నారేమో నాకేమి తెలియడంలేదు. ఈ విశ్వవిద్యాలయాన్ని ఒక పంచాయితీబోర్డులాగా ఉపయోగించాలని అనుకొన్నారా అని అడుగుతున్నాను. ఒక విశ్వవిద్యాలయాన్ని విశ్వవిద్యాలయంగానే ఉపయోగించాలిగాని మరో పద్ధతిలో ఉపయోగించడానికి వీలులేదు. Senate ను Senate గానే ఉపయోగించాలేగాని మరోవిధంగా ఉపయోగించడానికి వీలులేదు.

Sri C. V. K. Rao:—On a point of order, Sir. I am being misrepresented.

Principal of the Professional College ను ఈ విధంగా ఎన్నుకోకూడదని అన్నాను. వానిని ఎన్నుకొనుటకు వేరే provision ఇచ్చాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— Principals అందరు అవసరంలేదని మీరు అంటున్నారు. అయితే Principals అందరికికూడ అవకాశమివ్వవలసిన అవసరమున్నది. అందుకనే వారందరిని [illegible] లోను Academic Council లోను ఉంచటానికి అవకాశమిచ్చాము [illegible] నుండి అనుభవమున్న వారుండ

వచ్చు. మరొక కాలేజీలో అనుభవంలేనివారుండవచ్చు. కనుక కొద్దిమందిని మాత్రమే తీసుకోవడం సరియైనపద్ధతి కాదు. ఇందులో ఎన్నికపద్ధతి సరియైనదికాదు. అంతేకాని నేను ఎన్నికలకు భయపడి ఈవిధంగా చెప్పడంలేదు నేను 4 సార్లు Registered Graduates ఎన్నికలో నిలచి గెలిచాను ఈ విశ్వవిద్యాలయానికి ఎన్నుకొనడంలో ప్రతి ఎన్నికలోకూడ నేను గెలిచాను. Syndicate కు నిలచి గెలిచాను. ఈ యూనివర్సిటీతో నాకు 12 సంవత్సరములనుంచి సంబంధం ఉన్నది. మొన్న ఈ అసెంబ్లీ ఎన్నికలోకూడ వారిపార్టీ అతనే నన్ను పోటీచేసినాడు దాంట్లోకూడ గెలిచాను. కనుక ఎన్నికల భయము నేది నాకులేదు. దానికి వెనుకంజవేయను. కనుక వారిదృష్టిలో ఉన్నటువంటి ఎన్నికలు, వాటి purpose వేరు, విశ్వవిద్యాలయముయొక్క ఎన్నికలు వాటియొక్క purpose వేరు. రాజకీయపద్ధతులు ఇందులోనికి తీసుకురావద్దని వారికి మనవిచేస్తున్నాను. ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడమంటే యేమనుకున్నారో నాకు అర్థంకావడంలేదు ఈ విశ్వవిద్యాలయాన్నికూడ ఆంధ్రవిశ్వవిద్యాలయముయొక్క పాతపద్ధతులలోనే తయారుచేస్తున్నారా అని అడిగారు. తప్పకుండా ఈ విషయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఆదర్శకంగా తీసుకొంటున్నాను. ఎందుకంటే హిందూదేశములో పేరెన్నికగన్న యూనివర్సిటీలలో ఈ ఆంధ్రయూనివర్సిటీ ఒకటైనటువంటప్పుడు దీనిని ఎందుకు ఆదర్శకంగా తీసుకోకూడదని అడుగుతున్నాను ఏమైనా మీరు ఇంతకంటె మంచిపద్ధతులు కొత్తవి చెప్పకలిగినట్లయితే మంచిదే. అదేమి కనుపించలేదు. అటువంటిదేదిలేకుండా Principals ను కూడ Senate లోను Academic Council లోను లేకుండా చేస్తామంటే ఇది మాత్రము విశ్వవిద్యాలయం interest లో కాదని మనవిచేస్తున్నాను. ఈ విషయాలన్నికూడ Select Committee లో సమగ్రంగా ఆలోచించి తర్జనభర్జనలుచేసి ఈ క్లాజును తయారుచేశాము. కనుక ఈ clause ను accept చేయవలసిందని కోరుతున్నాను. దీనికి ఇచ్చినటువంటి amendments ను withdraw చేసుకోమని, అవి ఈ విశ్వవిద్యాలయముయొక్క interest లో ఉండవని మనవిచేస్తున్నాను

Deputy Speaker — C. V. K. రావుగారు, గోపాలక్రిష్ణయ్యగారు వారి amendment ను withdraw చేసుకొంటారా ?

Sri C. V. K. Rao — ఆంధ్రయూనివర్సిటీలో నా అనుభవాన్నిబట్టి నేను ఇచ్చిన amendment సరియైనదని అనుకొంటాను. కాబట్టి నేను withdraw చేసుకోను.

Sri Vavilala Gopalakrishnaiah — నాకుకూడ withdraw చేసుకో వలసిన అవసరం కన్పడలేదు.

Sri K. V. Ramesam .— అధ్యక్షా! ఇది ముఖ్యమైనటువంటి clause. దీనిమీద మాట్లాడుటకు కొంతవ్యవధి ఇవ్వవలసిందని కోరుతున్నాను.

Deputy Speaker :— దీనిమీద అందరు మాట్లాడడం జరిగింది. వాటికి మంత్రిగారు సమాధానంచెప్పడంకూడ జరిగింది. ఇప్పుడు దీనిని వోటుకు పెట్టేటటువంటిసమయంలో మాట్లాడతామంటే, అది ఎట్లా allow చేయడానికి వీలవుతుంది.

The question is — "Delete items (5) to (11) under class I of clause 15.

The amendment was put and lost.

తరువాత గోపాలకృష్ణయ్యగారి amendment "Delete item (8)" అని ఉన్నది. అయితే "Delete items (5) to (11)" అనే amendment ఇదివరకే వీగిపోయింది గనుక వీరి amendment కూడ పోయినట్లే అవుతుంది.

Sri K. Krishna Rao — University Students' Union నుంచి Post-graduates నుంచి elected representative ను కూడా తీసుకోవాలనివున్నది. ఇది కమిటీలు చేయాలనివున్నది.

Sri Vavilala Gopalakrishnaiah.— నేను యిచ్చిన సవరణ మొత్తము క్లాజుకు substitute గా తీసుకొండి. వాటి అన్నిటికి కలిపి సవరణయివ్వడమైంది.

Deputy Speaker.— We are talking about Class 1.

Sri Vavilala Gopalakrishnaiah — మొత్తంగా అన్నిటికి కలుస్తుందనే comprehensive గా ఈ సవరణను తెచ్చాను.

ఇప్పుడు 1, 2, 3, క్లాజులు వున్నవి. వీటికి comprehensive గా ఒకసవరణ తెచ్చాను. ఆ సవరణను మీరు మొత్తము అన్నిటికికలిపి substitute గా తీసుకుంటారా, తీసుకొండి. లేకపోతే ఒక్కొక్క దానికి వేరుగానైనా తీసుకొండి.

Deputy Speaker — ఇప్పుడు C V. K Rao గారు తెచ్చినసవరణ తీసుకున్నాము. దాని వ్యవహారము అయిపోయింది. ఇప్పుడు మీరు తెచ్చిన amendment కూడా అందులోనే ఉన్నది. కాబట్టి C. V. K. Rao గారి సవరణ వీగిపోయినప్పుడు మీసవరణకూడా దానితో బాటుపోయినట్టే భావించాల్సివున్నది.

Sri Vavilala Gopalakrishnaiah :— నేను తెచ్చిన సవరణ ప్రతిక్లాజుకు అన్వయిస్తుంది కాబట్టి దాన్ని వేరేవేరేతీసుకోమని అడుగుతున్నాను.

The Hon. Sri T Viswanadham — ఎసెంబ్లీలో ఒకసారి ఒక సవరణ తెచ్చినమీదట, అది వీగిపోయినతరువాత మరల దానివిషయము తిరగతోడడము కష్టము. వారి సవరణగురించి చర్చించడముగూడ కుదరదు. ముందుగానే దానివిషయము చెప్పాలిగాని, వీగిపోయినదాన్ని మరల ఎత్తుకోమని కోరడము అనేది కుదరదు. గనుక ఏ sub-clause కు ఆ sub-clause పెట్టేది మంచిదేకాని, అలాజరగకుండా అన్నిటిని ఒకేపర్యాయము ఓటుకు పెట్టగా అవి వీగిపోయినప్పుడు ఇక శ్రీ గోపాలకృష్ణయ్యగారి సవరణ ప్రశక్తి వుండదు.

Sri Vavilala Gopalakrishnaiah.— శ్రీ విశ్వనాథంగారు చెప్పింది సరిగాలేదు. సవరణను ఏ sub-clause కు ఆ sub-clause విభజించి తేల్చుతుంటే,

అప్పుడు అభ్యంతరముండేది కాదు. నాకుకూడా అభ్యంతరము లేదు. అన్నిటిని కలిపి comprehensive గా జెటుకుపెట్టారు. వేరువేరుగా దీనిసంగతి తేల్చియుంటే నాకు అభ్యంతరముండేది కాదు. కాని అలాజరగలేదు.

Deputy Speaker — మీరు comprehensive amendment తెస్తే, నేను rule out చేశాను అంటారా?

Sri Vavilala Gopalakrishnaiah — మీరు అది తెలుపుయివ్వలేదు.

Sri Vavilala Gopalakrishnaiah — మీరు ఆమాదిరిగా చేశారని నేను మిమ్ములను అనకూడదు.

Deputy Speaker :— So, Sri Gopalakrishnaiah's comprehensive amendment ruled out and his other amendment is lost.

Deputy Speaker — ఈ రోజునసే ఒంటిగంటన్నరవరకు కూర్చోటానికి మీరు అందరు అంగీకరిస్తే, యీ బిల్లును పూర్తిచేద్దామని నా అభిప్రాయము.

Sri K. Krishna Rao :— Sir, I think in the annals of legislature we never sat for more than four hours at a stretch.

The Hon Sri S. B. P. Pattabhirama Rao :— If we can sit for one hour more, we can finish several clauses. There are only very few to be considered.

Deputy Speaker :— I have no objection to sit for one more hour, provided all of us resolve to finish the Bill today.

Sri N. V L Narasimha Rao — మనము యిప్పటికే చాలాభాగము పూర్తిగా చర్చించాము. ఈరోజునే యీ బిల్లును పూర్తి చేయటానికి యిబ్బంది యేమీ వుండదు. కాబట్టి దీన్ని పూర్తిచేస్తేనే బాగుంటుంది అని అంటున్నాను.

Sri M. Hanumantha Rao — ఈ బిల్లును పూర్తిచేయటానికి అందరూ అంగీకరిస్తున్నారు కాబట్టి, దీన్ని ఈ రోజునసే పూర్తిచేసుకోవచ్చు. ఇంకా ఒకగంటసేపు అయినను కూర్చుని, దీన్ని పూర్తిచేద్దామనే అంటున్నాను.

Deputy Speaker — అలాగైతే కానివ్వండి.

Sri C V. K. Rao — అధ్యక్షా! 'Class II Life Members' అనేదానిని delete చేయమనే నా సవరణను ప్రతిపాదిస్తున్నాను. ఇందులోని 2 వ item లో "All persons who made a donation of not less than Rs. 25,000/ to or for the purposes of the University," అని ఉన్నది. ఆ విధంగా

[Sri C. V. K. Rao] [31st May 1954

రు. 25,000/-లు పైన University కి donation యిచ్చినవారు life members అని దాని అర్థం. నా amendment యొక్క వుద్దేశ్యం యీ విధంగా డబ్బుయిచ్చేవారిని University Senate Members గా పెడితే, ధనికులచేతుల్లో Senate వుండే అవకాశము యేర్పడుతుంది అని. ఆ విధంగా డబ్బును ఆకర్షించేపద్ధతిని నేను సూచించటం లేదు. డబ్బుయిచ్చేవారువుంటే, ఆ డబ్బుతో buildings కట్టి, ఆ buildings కు వారి పేరు పెట్టవచ్చు. ఆ విధంగా వారు యిచ్చిన డబ్బు buildings రూపంలో వారిపేరన వుంటుంది. అది వారికి సంతృప్తికరంగాకూడా వుంటుంది. కాని డబ్బుయిచ్చిన వారినందరినీ Senate లో members గా తీసుకుంటే, వారంతా Senate లో సభ్యులుగావుండుటకు తగవచ్చు, తగకపోవచ్చు. వారు Senate లో పాల్గొన్నందువల్ల చాలా నష్టంవుంది. వారి పేర్లు Senate లో వుండాలనేవుద్దేశ్యంవుంటే, ఆట్టిదానికి చాలా అవకాశాలువున్నాయి. వారికి కావాలంటే వుద్యోగాలువున్నాయి. వారు Professors గా రావచ్చు, లేదా యితరత్రా పంచాయితీబోర్డులలోగాని, మ్యునిసిపాలిటీలలోగాని పాల్గొనే అవకాశాలువున్నవి. వారు డబ్బుయిచ్చినంతమాత్రాన వారిని Senate సభ్యులుగాపెట్టటం వుచితంకాదు. ఈ నాడు పత్రికలవారు డబ్బుయిచ్చినందువల్ల, పత్రికలను వారిచేతుల్లో వుంచటంవల్ల, అందులో యితరులువున్నామాత్రం, అవి వారిచెప్పు చేతల్లోవుంటున్నవి. ఇప్పుడు Senate సభ్యుల విషయంలో యీ విధంగాచేస్తే, యీ Act యొక్క ఆశయం నెరవేరదు. 25 వేల రూపాయలుగాని, అంతకుపైగాగాని యిచ్చినవారిపేర్లు University లో పెట్టవచ్చును. కనుక నాయొక్క amendment ను, అంగీకరించమని కోరుతున్నాను.

Sri K. Krishna Rao :— I second it.

Deputy Speaker :— There is an amendment of Sri Vavilala Gopalakrishnaiah.

Sri Vavilala Gopalakrishnaiah :— నా amendmentను ప్రతిపాదిస్తున్నాను.

"In class II—life members,' in entry No. (2), for the words and figures 'Rs. 25,000,' substitute the words and figures 'Rs. 50,000."

Sri M. Hanumantha Rao :— I second it.

శ్రీ C. V. K. రావుగారి amendment మొత్తం రెండు delete చేయమనివుంది. నా సవరణ 2 వ item delete చేయమని.

Deputy Speaker :— నేను ముందుచెప్పిన ప్రకారము 7 గంటలవరకు కూర్చుందామని అనుకొన్నాను. ఆవిధంగా చేసిన తర్వాతచేద్దామనే నా ఉద్దేశం.

31st May 1954]

Sri M. Hanumantha Rao — అందుననే ఈ సవరణను మంత్రిగారు అంగీకరిస్తే చిక్కులేదు. Select Committee stage లో కూడా చర్చించారు. మనం అనుభవంగల వారిని తీసుకవచ్చి University ని develop చేద్దామనే వుద్దేశ్యం నా amendment లో వుంది. Donations యిచ్చినవారిని Senate Members గా గాని, Life Members గాని చేయటంవల్ల నష్టవుందని చెప్పాను. దానిని శ్రీ M వెంకటరంగయ్యగారు కూడా వుల్లేఖించారు.

"The University Commission also has denounced in very strong terms the conferring of the membership on donors .. ..

కేవలం రూ. 25,0 0/—లు కానివ్వండి, అంతకు హెచ్చు కానివ్వండి యిచ్చేవారికి గౌరవము యివ్వకూడదనే దృష్టితో కాదు, సూత్రప్రాయంగా ఆంధ్రా యూనివర్శిటీని గురించి మాట్లాడుతూ వారు చెప్పారు. ఒకానొకప్పుడు కొంతడబ్బుకల్గినవారి ప్రాబల్యం సంపాదింపప్రయత్నాలు జరిగాయి. కాని అవి కొనసాగలేదు. అట్టి ప్రయత్నాలవల్ల వచ్చే దుష్ఫలితాలను రాధాకృష్ణన్‌గారు వారి కమిటీరిపోర్టులో వుల్లేఖించారు. రాధాకృష్ణన్‌గారు వారు యిచ్చిన రిపోర్టులోనే యిది చేర్చారు. 25 వేల రూపాయిలు యిచ్చి, యిప్పుడు ఆంధ్రరాష్ట్ర శాసనసభ జరుగుచున్న యీ భవనాన్ని శ్రీ తిక్కవరపు లక్ష్మీనారాయణరెడ్డిగారు కట్టించారు. ఆ విధంగా జయపూరు విక్రమదేవవర్మగారు భవనంకట్టించి చాలకాలంవరకు ధనం donate చేశారు. వారిపేరు యిక్కడ చాలా ప్రశస్తంగా చెప్పుకోవటం జరిగింది. ఒకలక్షగాని, పదిలక్షలుగాని పుచ్చుకొనుటకును యీ class II తొలగించటంవల్ల నష్టం యేమీలేదు. వారిపేరుతో buildings కట్టవచ్చు. Statues ను యేర్పాటు చేయవచ్చు వారి జీవితమును విస్మరింపజేస్తూ యెక్కువ కాలం యీ statues, buildings వారి పేరుతో వుంటాయి. దీనిని మంత్రిగారు అంగీకరిస్తే చాలమంచిదని అంటున్నాను. మనకు authority గా వున్న రాధాకృష్ణన్ కమిటీవారు యిచ్చిన సలహాను వారి దృష్టికి తీసుకు వచ్చాను కనుక వారిని అంగీకరించమని కోరుతున్నాను. కాని 25 వేల రూపాయలు యిస్తే దానిద్వారా Senate కు రావచ్చు అని ఎవరైనా అనుకుంటె అది తప్పకుండా harmful అవుతుంది. కనుక దీనిని మంత్రిగారు అంగీకరిస్తారని అనుకొంటున్నాను.

Sri N. Sivarami Reddi :— అధ్యక్షా! Class II item (1) కి నేను amendment ఇచ్చాను.

"In class II— Life Members, in entry (1) delete the words" on the recommendation of the syndicate." అనే సవరణను ప్రతిపాదిస్తున్నాను.

Class II లో item (1) ని తొలగించాలని నేను సవరణ ప్రతిపాదిస్తున్నాను.

Life Members ను ఎన్నుకోవడమనేదాన్ని విద్యారంగంలో పెట్టాను. విద్యారంగంలో సేవచేసినవాళ్లను 3 సంవత్సరాలకు ఎక్కువ కాకుండా సెనేటుకు ఎన్నుకోవాలని

ఉంది. ఇది సిండికేట్ ప్రతిపాదన మీద ఎన్నుకోవాలని ఉంది. ఈ విధంగా చేయాలనే ఈ అధికారాన్ని సిండికేట్‌కు ఇవ్వాలో లేదో నాకు తెలియదు. Life Members లను ఎన్నుకోవడంలో నేను ప్రతిపాదించిన విషయం మంత్రిగారు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను

The amendment was duly seconded.

Sri T. Lakshminarayana Reddi — 15 వ clause లో class II కి నేను సవరణ ప్రతిపాదిస్తున్నాను.

> "In class II-Life Members entry No. I, for the words "life Members" substitute the words "Members for a period of three years."

The amendment was duly seconded.

ప్రత్యేకంగా విద్యాబోధనలో అనుభవంగలవారిని సెనేట్‌కు తీసుకోవడం మంచిదని చెప్పారు. అనుభవంకలిగిన పెద్ద విద్యావేత్తలను తీసుకోవడం మంచిదే కావచ్చు కాని, జీవితపర్యంతం ఆయన Member గా ఉండడం సబబుగా లేదు. విద్యా అధునికపద్ధతులలో ఏవిధంగా ఉండాలో అనే విషయాలలోకూడా క్రొత్తక్రొత్త అభిప్రాయాలు వస్తాయి. కాబట్టి అనుభవం కలిగిన వాళ్లను 3 సంవత్సరాలు ఉంచడానికి వీలుగా ఉండేటట్టు చేయాలని చెప్పుతున్నాను. అవిధంగా ఒప్పుకోమని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రత్యేకంగా ధనవంతులు డబ్బు ఇచ్చి Members గా ఉండటం మనం చూస్తున్నాం కొంతమంది రెడ్లు మాగ్రామాల్లో schools కూడా పెట్టవద్దని చెప్పడంకూడా మనం చూస్తున్నాం ఉన్నతవిద్య మన రైతుబిడ్డలకు కూలీలకు దక్కకుండా చేస్తున్న పద్ధతి మనం చూస్తున్నాం. కాబట్టి డబ్బు ఇస్తే Members గా చేసేపని మనం చేయకూడదు. డబ్బుఇస్తే Members గా చేర్చుకుంటే తద్వారా ఆంధ్రదేశంలోని రైతులకు పేదలకు విద్య దక్కకుండా చేసేప్రమాదం ఉంది. కాబట్టి డబ్బు ఇచ్చేవాళ్లకు మాత్రమే అటువంటి సౌకర్యాలు కల్పించకూడదని చెప్పుతూ ఈ clauce ను సవరించాలని కోరుతున్నాను.

The amendment was duly seconded.

At this stage Mr. Deputy Speaker called Sri Vavilala Gopalakrishnaiah to move his amendment but he was not in the chamber.

Sri K. Krishna Rao .— అయ్యా, ఇది చాలా విచిత్రమైన విషయం. Electricity ని నేషనలైజ్ చేయాలని చెప్పుతున్నాం అంటే ఎవరో డబ్బున్నవాళ్లు దీనిమీద పెత్తనం చెల్లించకుండా ఉండాలనేదే దానిలో ఉన్న విషయం. అలాగే ఈవేళ డబ్బున్నవాళ్లే విద్యారంగంలో పెత్తనం చెలాయించడం మంచిదికాదు. అసలు ఈ power లేకుండా ఎంతోమంది పెత్తనం చెలాయించడంకూడా ఉంది. మనం ఏమిచేసినా అది మన విద్యా రంగాన్ని మన సంస్కృతిని అభివృద్ధి పరిచేదిగా ఉండాలి. గవర్నమెంట్‌లో పెత్తనం చెలాయిస్తామని ఆయనకు వాటాను సీట్లు ఇచ్చారా? గవర్నమెంటుకు కోటి రూపాయలు

ఇచ్చినవాళ్లు కూడా ఉన్నారు. అటువంటివాళ్లను ఒక ప్రెసిడెంటుగా చేస్తాం అని మంత్రిపదవి ఇస్తానని గాని అంటున్నారా? అటువంటిది ఏమీ లేదు కాబట్టి ఈ వి విషయంలోకూడా డబ్బు ఇచ్చినవారికి Membership ఇవ్వకూడదు. నెల్లూ ఒక కాలేజీ ఉంది. వాళ్లు ఒకవిధమైన కమిటీ ఫారం చేసుకున్నారు. Old boys Subscription అంతా వాస్లకట్టి ఆ వేళ వాళ్లు ఈ కాలేజిమీద పెత్తనం చెలాయించడం జరుగుతున్నది. అందుచేత ఒక యూనివర్సిటీయొక్క అభివృద్ధిని చేతుల్లో పెట్టడంవల్ల విద్యలో నీరసత్వం ఏర్పడుతుంది. మీరు ఈ పనిచేస్తే మీకు డబ్బురాదని ఉండవచ్చు కాని దానివల్ల కల్చరుకుకూడా చాలా ఆటంకం ఉంటుంది. కాబట్టి దాన్ని వదలిపెట్టాలని చెపుతున్నాను

Deputy Speaker — [శ్రీ గోపాలకృష్ణయ్యగారు సభలోకి రావడము చూచి] మీరు House లో లేరు. అందుచేత మీ amendment తీసివేయబడింది.

The Hon. Sri S. B. P Pattabhirama Rao — ఉపాధ్యక్షా! ఈ clause ను వారు సరిగా అర్థంచేసుకొన్నట్లు లేదు. 25 వేల రూపాయలు ఇచ్చినందువల్ల life long గా members లు అయిపోయినారని నేను అనుకోను. ఇప్పుడు ఈ ఆంధ్ర విశ్వవిద్యాలయం 25 సంవత్సరాలుగా ఉంది. ఇందులో ఈ విధంగా డబ్బు ఇచ్చినవాళ్లు ఎంతమంది ఉన్నారు? మొన్న సిల్వర్ జూబ్లీకి ఎంతోమంది తంటాలుపడితే ముగ్గురు మాత్రమే ఉన్నారు. అయితే మొదటినుంచి ఇచ్చినవాళ్లు ఉన్నారా అంటే వేళ్లమీద లెక్కపెట్టకలిగినవాళ్లు మాత్రమే ఉన్నారు.

ముగ్గురు Life Members ఉంటున్నారు. ప్రతిఒక్క Life Member 25 వేల రూపాయలు donation యిస్తారు అయితే ఆ Life Members ముగ్గురు మాత్రమే ఉంటారు. Life Members ఉన్నారంటే వారి ప్రాతినిధ్యం ఈ University మీద ఎక్కువగా ఉంటుందని అనుకోవడానికి ఏమాత్రం వీలులేదు. ఇదివరకున్న Life Members లో బొబ్బిలిరాజాగారు, చల్లపల్లిరాజాగారు వీరెవరూ ఒకసారికూడా Meeting కు హాజరుకానేలేదు. ఆ తరువాత బొబ్బిలిరాజాగారు చనిపోయారు. తరువాత తిరువాన్కూరు మహారాజు డబ్బివ్వడమేకాని ఒకసారికూడా రావడంజరగలేదు. నైజాము కూడా ఈ ఆంధ్రయూనివర్శిటీకి సంబంధించిన ఏ కార్యక్రమంలోనూ partake చేయడమే లేదు. జయపురం మహారాజాగారు ప్రతియేడూ 1 లక్షరూపాయల విరాళ మిస్తూవచ్చారు. ఆ లక్షరూపాయలను ఏటేటా వారు యివ్వకపోతే మనం ఏమిచేసే వాళ్లమో తెలియదు. అపుడు డబ్బుయిచ్చే ధనవంతులున్నారు, కాని వారి ప్రాతినిధ్యం ఏమీలేదు. వారు అట్టే అధికారంకూడా వహించేవారుకారు. ఈ University కి డబ్బు ఖర్చు ఎపుడూఉంటుంది. దీనికున్న funds లో నుంచి ఖర్చుపెట్టేడబ్బు చాలదు. అందుచేత ఏ డబ్బున్నవారో ఆ ఖర్చును భరిస్తూఉంటారు. ఇంతేకాని వారి ఒత్తిడికాని, అధికారం కాని ఉండదు. ఉదాహరణకు ఈ సభాభవనమునకు చాలా ఖర్చయింది. ఆ ఖర్చు

[Sri S. B. P. Pattabhirama Rao] [31st May 1954

వంతను ఈ University భరించజాలదు. కష్టమవుతుంది. అందుచేత ఆ హాలుకు 3 గ్గురు, 6 వేలరూపాయలచొప్పున యిచ్చి, మిగిలినది ఒకరు భరించగా ఈ హాలు పూర్తి అయినది. ఎక్కువడబ్బు యిచ్చిన లక్ష్మీనారాయణరెడ్డిగారియొక్క పేరు ఈ హాలుకు పెట్టబడింది. ఈ విధంగా డబ్బున్నవారు ఈ సంస్థపై శ్రద్ధచూపడంవల్ల ఈ Universityకి ఒకవిధమైన, కొంత ధనసహాయంకల్గుతుంది. ఈ విధంగా Life Members చేస్తామని, Members చేస్తామని తీర్మానంచేసి ఒక provision ఈ విధంగా కల్పించడంవల్ల ఈ Universityకి ఆర్థికంగా చాలా ప్రయోజనంకల్గుతుంది. కొంతవిరాళం యిచ్చినట్లయితే దానినిబట్టి Membership ఇంతకాలం అనిచెప్పి కొంతకాలంవరకు యిస్తున్నాము. ఈవిధంగా చేయడంవల్ల ఈ విశ్వవిద్యాలయానికి లాభంకల్గుతుంది. లేకపోతే విశ్వ విశ్వవిద్యాలయానికి ఆర్థికసహాయం ఉండదు. ధనాదాయం రాదు. ఈ విశ్వవిద్యాలయం Senate Membershipకు రెండువిధములైన మొత్తములుపెట్టాము, 10 వేలు, 3 వేలు అనిమాత్రమే. ఏసంస్థ అయినాసరే 10 వేలు రూపాయలు donation యిస్తే ఆ సంస్థ వారు Senateకు ఒక Memberను వారితరఫున nominate చేయవచ్చు. ఆ Member యొక్క కాలపరిమితి 5 ఏళ్లు తరువాత ఏ సంస్థ అయినా 3 వేలరూపాయలు donation యిస్తే వారు ఒక Memberను nominate చేయవచ్చును. ఆ Memberకు కాల పరిమితి ఒకసంవత్సరంమాత్రమే. ఈ విధంగా Membershipsను యిచ్చినట్లయితే విశ్వ విద్యాలయానికి చాలా లాభంఉంటుంది. ఈ donations 10 వేలు, 3 వేలు అని మాత్రమే ఉండాలని దానిని Select Committee stageలోనే సవరించాము. ఇంతకుముందు ఈ విధంగానే ఈ Andhra Universityకి పంచాయితీబోర్డులు, జిల్లాబోర్డులు donationsను యిచ్చి ఆయాసంస్థలనుంచి Membersను nominate చేస్తున్నారు కాని ఆ సంస్థలవారు ఏమీ తబ్బిబ్బులుచేయడంలేదు. పంచాయితీబోర్డు President ఒక మెంబరును nominate చేయవచ్చు. జిల్లాబోర్డులు 8 వేలరూపాయలు, 4 వేల రూపాయలచొప్పున యిస్తూవచ్చాయి. జిల్లాబోర్డులు మెంబర్లను nominate చేస్తున్నారు, కాని ఏమి తబ్బిబ్బులులేవు. Mnnicipal Councils కూడా కొంత donations యివ్వడం, పోటు Chairmen Membersను nominate చేసిపంపడం జరుగుతూ వచ్చింది. ఈ విధంగా ఉన్నదికాని ఇందువల్ల ఏమాత్రం తబ్బిబ్బులులేవని నేను, మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేయడంవల్ల విశ్వవిద్యాలయానికి లాభం చేకూరుతుంది. ఈ విధంగా మొత్తం 125 మంది Members ఉన్నారు. 25 వేలరూపాయలు donation యిచ్చిన వారు ఇప్పటికి దాదాపు 80 మంది Members ఉంటారు. ధనంగలవారు, University ఉపయోగార్థం డబ్బు donations యిస్తుంటారు. అంతేకాని Life Membersగా చేర్చడంవల్లగాని, donation యిచ్చినవారిని Membersగా చేర్చడంవలనగాని వారి యొక్క ప్రాతినిధ్యం, అధికారం విశ్వవిద్యాలయంపైన ఉండదు అని నేను మనవియంగా మనవిచేస్తున్నాను. ఈ విధంగా Membersగా ఆ నేనుమంది చేరుతారు.

31st March 1954]

Deputy Speaker — ఇంక మిగతా amendments ను నేను disallow చేస్తున్నాను. ప్రతి amendment ను "move చేస్తున్నా"నని చెప్పినతరువాత దానిని మరల "second చేస్తున్నా"నని ఎవరో చెప్పాలి. అలాగ మిగతావాటికి ఎవరూ చెప్పలేదు కనుక నేను వాటిని allow చేయడంలేదు.

Sri T. Nagi Reddi — సాధారణంగా ఒక amendment ను "move చేస్తున్నాను" అన్నతరువాత ఎవరో దానిని "నేను second చేస్తున్నాను." అని అనడానికి వారు mike దగ్గరకువచ్చి మాట్లాడియుండరు. అందుచేత మీరు వినియుండక పోవచ్చును. అది మీరు చూసివుండకపోవచ్చును. సాధారణంగా "I move my amendment" అన్నతరువాత "I have seconded the amendment, Sir" అంటారు. అయినా ఒక amendment ను ఇక్కడ move చేసినతరువాత దీనిని ఎవరు second చేయలేదని. తీసివేయడం సక్రమంగా లేదనుకుంటాను. ఇక్కడ move చేయబడిన amendment second చేయబడకుండా ఉండదు. దీనిని మీరువినకుండా, చూడకుండా త్రోసివేస్తున్నానని చెప్పడం సక్రమంగా లేదనుకుంటున్నాను.

Deputy Speaker — మాట్లాడారు అన్నవిషయం నేను కాదనలేదు. వాటిని ఎవరూ second చేయలేదని నేను అంటున్నాను.

Srt T. Nagi Reddi :— అసలు second చేయకుండా దానిపై బలపరుస్తూ ఎలాగ మాట్లాడుతారండీ?

Deputy Speaker — శాసనసభా సంప్రదాయాన్ని పాటించకుండా వీరు ఈవిధంగా చేయరాదని ఇకముందు సరిగాచేయాలని హెచ్చరిస్తూ అని సవరణలను allow చేస్తున్నాను.

Sri K. Varadachari :— Heading లో amendment అడక్కుండా body లో amendment అడిగితే బాగాలేదు. Life Members అని పైనవుంది. దాంట్లో 3 సంవత్సరములు అని ఉంది. అందువల్ల ఈ సవరణ సరిఅయినది కాదని అందుచేత మీరు రూలింగు ఇవ్వాలని నేను మనవిచేస్తున్నాను.

Deputy Speaker :— శివరామిరెడ్డిగారి amendment ను ఈసభ ముందు ఓటుకు పెడుతున్నాను.

The Question is :—

"In Class II-Life Members" Entry No. I, delete the words "on the recommendation of the syndicate."

The amendment was lost.

Deputy Speaker :— హనుమంతరావుగారి amendment వోటుకు పెడుతున్నాను.

The Question is—

"Delete sub-clause (2) in Class II-Life Members."

The amendment was lost.

Class III—Other Members.

Deputy Speaker :— శ్రీ C. V. K. Rao గారి సవరణను వోటుకు పెడుతున్నాను.

The Question is :—

"Delete class II—life members.

The amendment was lost.

"Class II—life Members" was put to vote carried.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వారి amendments move చేస్తున్నారా?

Sri Vavilala Gopalakrishnaiah — నేను move చేయడంలేదు.

Deputy Speaker :— Sri Sivarami Reddi గారు move చేస్తున్నారా!

Sri N. Sivarami Reddi :— I move :—

1. In entry No. (3) for the word "three", substitute the word "five".

2. In entry No. (6) as renumbered, for the word "Ten" substitute the word "Three".

Amendment అన్నీ move చేసినతరువాత మాట్లాడడం అనే procedure follow అవుతున్నాం. Class III Other అనేదానిలో 3 వ item లో యీ అసెంబ్లీ నుంచి ముగ్గురిని ఎన్నుకోవాలి అనేటటువంటి దానిలో 5 మందిని ఎన్నుకోవాలి అని సవరించాలని యీ 3 వ item సవరణ ప్రతిపాదిస్తున్నాను. కారణం ఏమిటంటే యీ సెనేటులో ఈ లిస్టుబట్టి చూస్తే సుమారు 80 మంది సభ్యులుంటారు. 70, 80 మంది సభ్యులలో కేవలం ముగ్గురు శాసనసభ్యులు మాత్రమే వుండడంవల్ల శాసనసభకు తగినంత weight వుండకపోవడం జరుగుతున్నది. ఈ శాసనసభ ఆంధ్రదేశములో 2 కోట్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది గనుక ఎన్నుకోబడినవాళ్లలో కనీసము 5 మందిని అయినా వుంచడం అవసరము. ఈ Senate కు గవర్నరు ముందు మూడోవంతో నాలుగోవంతో nominate చేస్తున్నారు. అలాంటప్పుడు ఈ సెనేటులో శాసనసభనుండి కనీసం 5 మందిని ఎన్నుకోడంలో తప్పులేదు. మనం ముఖ్యంగా శాసనసభ్యులం. ప్రజాసమస్యలను విద్యార్థుల సమస్యలను తెలుసుకో డానికి అవకాశంవున్నది. కాబట్టి ఈ శాసనసభకు 5 మందిని ఎన్నుకో డానికి అధికారంవుండాలని కోరుతున్నాను. 2 నుండి 3 కు మార్చాలని సెలక్టుకమిటీ అంగీకరించింది. మొదట ఈ బిల్లు తీసుకవచ్చినప్పుడు 2 మందిని ఈ శాసనసభ ఎన్నుకోవాలని అందులో చేర్చివున్నారు. కాని

31st May 1954 [Sri N. Sivarami Reddy]

ఎన్నుకోవలసినటువంటి వారు కేవలం రాయలసీమలోవున్న వారు మాత్రమే ఎన్నుకోవాలని మొదట వున్నటువంటి బిల్లులోవున్నది. సెలెక్టుకమిటీ దానిని మార్పుచేసి మొత్తం శాసనసభ నుంచి, మొత్తం ఆంధ్రరాష్ట్రంనుంచి, యీ ముగ్గురును ఎన్నుకోవాలని చెప్పింది. ముగ్గురు చాలరనీ కనీసం 5 మందయినా ఉండాలని భావిస్తున్నాను. దానినైనా ప్రభుత్వం అంగీకరించాలని ఆవిధంగా శాసనసభలో వుండే ప్రాంతాలవారికి తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని దీనిని ప్రభుత్వం అంగీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదికాకుండా నేను యింకో సవరణను యీ క్లాజు (3) Other Member క్రింది 7 item the member as 6 in the Select Committee దానికికూడా సవరణ ప్రతిపాదిస్తున్నాను. చాన్సలరుగారు 10 మందిని సెనేటుకు నామినేటు చేయవచ్చు. ఈ విధంగా నామినేటు చేయబడినవారిలో తిరుమలతిరుపతి దేవస్థానంనుండి 2 మందిని ఆంధ్ర Chamber of Commerce నుండి ఒకరిని గవర్నరుగారు కాదు Chief Justice గారు అంటే చాన్సలరుగారు నామినేటు చేయాలని వున్నది కాని సభ్యులయొక్క అర్హతలు యోగ్యతలు వారు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో ఆవిషయాలు ఈముగ్గురివిషయంలో మాత్రమే పేర్కొన్నారు. మిగిలిన 7 మంది విషయంలో యోగ్యతలు, అర్హతలు ఎవరికి ప్రాతినిధ్యంవహిస్తారో స్పష్టంగా లేదుకాబట్టి ఈ అధికారం కొంతవరకు దుర్వినియోగం కావడానికి అవకాశం ఉంటుంది అందుచేత చాన్సలరు అధికారం యీ ముగ్గురికిమాత్రమే పరిమితం చేయాలని కోరుతున్నాను.

The amendment was duly seconded.

Sri C. V. K. Rao :— అధ్యక్షా! నా amendment ను move చేస్తున్నాను.

I move :— "Delete items 6 and 7."

Sri Vavilala Gopalakrishnaiah :— నేను second చేస్తున్నాను.

Sri C. V. K. Rao :— నా ఉద్దేశ్యం నామినేటెడు మెంబర్లు వుండకూడదని. దీంట్లోకూడా దరిదాపు 20 మంది నామినేటెడు మెంబర్సు యీ క్లాజుద్వారా వస్తూ వున్నారు. తరువాత, డబ్బు యిచ్చినటువంటిసంస్థ వాళ్లు ఒక మెంబరును 5 సంవత్సరాల వరకు నామినేటు చేయవచ్చు. పదివేలు యిచ్చినటువంటి వ్యక్తులు 5 సంవత్సరాలవరకు నామినేటు చేయవచ్చు, అనేది సరైనటువంటిదికాదు. ఎందుకంటే యింతకుముందే వాదించాను. ఈ విధంగా నామినేటుచేయబడిన మెంబర్లతోకూడినదానికంటే ఒక వ్యక్తి యీ సెనేటును నడపడం మంచిది. Other Members ఎవరయినప్పటికీ elected Members కావడం మంచిపంథా అనీ, సబబైనదనీ అనుకుంటున్నాను. Other Members విషయంలో నామినేటెడుసంఖ్య పెంచవద్దని కోరుతున్నాను. ఇంతమాత్రం చెబితే చాలునని అనుకుంటున్నాను.

Sri T. Lakshminarayana Reddi :— I move :

"(i) In item No. (3) for the words, "three persons", substitute the words "four persons".

(ii) Delete item No. (7) as re-numbered.

(iii) After item No. (8) as re-numbered, add the following new item (9):—

"Four students, studying in Post-graduate courses, elected by the University students".

(iv) After the item No. (9) as renumbered, add the following new item:

"10. One person to be elected by the members of the Panchayat Boards in each district in the State of Andhra'".

Sri K. Krishna Rao:—I second it.

Sri T. Lakshminarayana Reddi:— ఇదివరకు శివరామరెడ్డిగారు ఎసెంబ్లీ ప్రతినిధులసంఖ్యను అయిదుకు పెంచవలసిన అవసరాన్నిగురించి చెప్పారు. ఇంత శాసనసభలో ముగ్గురు శాసనసభ్యులుమాత్రమే సెనేటులో ఉండుట చాలా తక్కువ. ఇంకా ఎక్కువసంఖ్య శాసనసభ్యులు Senate లో ఉండడంవల్ల ప్రమాదంజరగదని అనుకుంటున్నాం. శివరామరెడ్డిగారి amendment ఐనా, ఇంకా ఎక్కువసంఖ్య ఇచ్చే నా amendment ఐనా ఒప్పుకోమని మంత్రిగారిని కోరుతున్నాను. యూనివర్శిటీ Senate లో ఈనాడు గ్రాడ్యుయేట్సుకు seat లు కేటాయించబడినవి. ఇదివఱకు graduates రెండేండ్లయినతరు వాతగాని register చేసుకునేందుకు వీలులేదు. ఈనాడు చాలామంది Senate voter list లో లేరు అని చెబుతున్నారు. ఈనాడు విద్యావిధానం ఏవిధంగా ఉండాలో senate లో చెప్పుటకు స్కూళ్ళనుంచి పోయిన graduates నేడు అవకాశంలేకుండా యున్నది. దానికి తోడు Senate rules ప్రకారంPost graduates నుంచి ఇన్నిటికంటె ఎక్కువయుండకూడదని నిబంధనఉన్నట్లు వింటాము. అది సవరించినప్పుడే Post graduates ను ఎన్నుకొనుటకు వీలుంటుంది. ఈ Students ఎన్నుకోబడినారంటే వారికి విద్యావిషయంలో అనుభవం ఉంటుంది. తోడివిద్యార్థులకష్టాలు వెల్లడించుటకు అవకాశం ఉంటుంది. విద్యార్థులు Senate సభలో పాల్గొనడమా అని మంత్రులకు అభిప్రాయం ఉండ వచ్చును. కాని నూతన ఆంధ్రరాష్ట్రంలో మనం ఒక నూతనసంస్కరణ నెలకొల్పడం, దేశ మంతటికీ ఆదర్శప్రాయంగాయుంటుంది. విద్యావిషయంలో ప్రత్యేకంగా న్యాయమైనసలహాల్ల ప్రభుత్వానికి ఇస్తారు కాబట్టి, వారు సభ్యులుగా ఉండాలని కోరుతున్నాను. సభ్యులు ఇంకా ప్రత్యేకసమస్యలుకూడా తీసుకరావచ్చును. ప్రతిసంవత్సరం ఓటర్లలిస్టు తయారు చేయవచ్చును. అది చిక్కుసమస్యకాదు. University Students List తయారుచేసి ప్రతిసంవత్సరం కొంతమంది Post graduates ను ఎన్నుకొనుట బాగుంటుంది. దానికి ఒప్పుకోవలసినదిగా కోరుతున్నాను. పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లనుంచి కొంతమందిని ఎన్నుకుంటున్నారు. [illegible] గ్రామాలనుంచి వస్తూవుంటారు. హిందూదేశంలో హెచ్చు [illegible] గ్రామాలలో. కాబట్టి గ్రామప్రజలు బాగుపడినప్పుడే హిందూదేశం బాగు

పడుతుంది. చైనాలోను, రష్యాలోనూ భూమిపై కష్టపడినవారిబిడ్డలకే మంచిసౌకర్యాలున్నవి. రైతుల కుటుంబాలనుంచీ, కూలీల కుటుంబాలనుంచీ ఎంతమంది graduates, ఎంతమంది Post graduates Students ఉన్నారో చెప్పమని అడుగుతున్నారు. గ్రామీణులైన ప్రజలు ఈనాడు యూనివర్శిటీనిగురించి తెలుసుకోవలసిన అవసరంఉంది. వారు Senateలోకి వచ్చి, విషయాలు తెలుసుకుంటేగాని వారికి అర్థంకాదు. ప్రపంచంలో ఉన్న విషయాలు తెలుసుకుని, ఆధునికపద్ధతులతో, ఏ విధంగా మార్పు తీసుకొనిరావలసియుంటుందో వారి కర్థమవుతుంది. మీరు ఇంకొకవాదం తీసుకురావచ్చును. గ్రామీణ ప్రజలు Senate కు ప్రతినిధులుగావస్తే విద్యావిషయాలు ఎల్లా తెలుస్తాయని అనవచ్చును. ఢిల్లీ పార్లమెంటులోకూడా చదువురానిసభ్యులు చాలామంది ఉన్నారు. వారు చట్టాలు చేయుటకు బాధ్యతవహిస్తున్నారా లేదా? కాబట్టి పంచాయితీసభ్యులనుండికూడా సెనేటుకు ఎన్నుకోవడం సమంజసంగాయుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri K. Krishna Rao — అధ్యక్షా! దానిలో మొదట

"Ten persons elected by the registered graduates from among themselves according to the principle of proportional representation by means of the single transferable vote".

అని ఉన్నది. ఈ పద్ధతిలోనే మినిస్టరు పట్టాభిరామారావుగారు elect అయినారని తెలుస్తోంది. ఈ పద్ధతిలో అక్రమాలు జరుగుచున్నవా అనేవిషయం తెలుసుకోవాలి. ప్రతి graduate డబ్బుకడితేనే గాని voter గా register కాడు. ఆ registration fees Senate కు నిలబడిన Candidate ఎవరైనాకట్టి register చేయించి ఓట్లు సంపాదించడం జరుగుతోంది. Postal voting పద్ధతిలో ఇది జరుగుచున్నది. దానివల్ల డబ్బు ఖర్చుపెట్టేవారు వెళ్ళి ballot papers తీసుకుని post ద్వారా పంపుతున్నారు. ఈ రోజున ఎన్ని ballot papers పంపిందీ checking లేదు. ఈరోజు registered graduates దగ్గరకువెళ్ళిన ballot papers వచ్చినవా ఎన్ని మిగిలిపోయినవో checking లేదు. కొంతమందికి ballot papers రానేలేదు. ఏరోజు ballot papers పంపించాలో ఆ రోజులోపల papers voter కు చేరడంకూడా లేదు. Graduates తరఫున election జరగాలంటే దీనిలో చేయవలసినది ప్రజాతంత్రపద్ధతిమీద ఉండాలంటే, అమెరికాలో vote కావాలంటే poll-tax కడితేకాని దానిపద్ధతి గాకుండా graduates ఐతే vote ఉండాలి. voting papers ఎంతమట్టుకు పంపిస్తున్నారంటే యూనివర్శిటీలో ఒకమనిషిని పట్టుకుంటే వచ్చినడబ్బు hush-up చేసి ఉపయోగించుటకు అవకాశంఉంది. Human ingenuity కి అంతంలేదు. దానికి అవకాశాలున్నవి. ఈపద్ధతి democratic గా లేదు. మరొకటి C. V. K. Rao గారు చెప్పారు. జిల్లాబోర్డులకు nominated పద్ధతిలో కలక్టర్లు మెంబర్లుగా ఉండేవారు. మ్యునిసిపాల్టీలు మనము ప్రజాతంత్రరాజ్య మంటున్నాము. మనది Sovereign Republic అన్నాం.

[Sri K. Krishna Rao] [31st May 1954

Vice Chancellor ను continue చేయుటకు Life-long Members గా యున్న ఒకవిధమైన vested interests create చేసుకొనుటకు వీలులేకుండా election principle ఉండాలి గాని nominated principle ఉండకూడదు. ఆంధ్రా యూనివర్శిటీ ఒక democratic order లో నూరోవంతైనా develop కాలేదు. ఇదే బ్రహ్మాండమైన progress అనుకుంటున్నారు మనలో వెయ్యిమంది పిల్లకాయలు బయల్దేరితే నలుగురు graduates పరీక్షలకు appear అవ్వుతున్నారు. ఈ నలుగురిలోకూడా 1½ మందిని pass చేస్తున్నాం పైగా perfect system అని చెప్పుకుంటున్నాం. ఈ system develop చేయాలంటే democratic పద్ధతులమీద నడవాలి. పాముమంత్రం మాదిరిగా vested interests create చేసుకున్నారు. Science develop కాలేదు

ఏదో ప్రశ్నోత్తరాలసమయంలో డీసెల్ ఇంజన్సు, moter fuel గురించి Electricity మీద ప్రశ్నవస్తే సంజీవరెడ్డిగారు ఇంకా research చేయించలేదు, ఆంధ్ర దేశంలో fuel ఏవిధంగా ఉపయోగించుతామో, ఏది ఉపయోగిస్తే గిట్టుబాటుగా ఉంటుందో మొదలైనవిషయాలు కనుగొనవలసి ఉన్నది అన్నారు. ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటు వేరు. ఒకరికీ ఒకరికీ సంబంధంలేదు. Synchronization లేదు. పూర్తిగా departmentalize ఐపోయాము. ఒకవిధంగా abstract గా develop కావడం జరుగుతోంది. Applied Science develop కావడానికి democratisation of administration అవసరం. ఘోరమైన లోపాలనుకుంటే వాటిని పోగొట్టుకొనుటకు ప్రయత్నించాలి.

Deputy Speaker :— రేపు మరల ఉదయం 9 గంటలకు సమావేశమవుదాం. రేపుమధ్యాహ్నంకూడా ఉంటుంది సభ.

APPENDIX No. I

List placed on the table of the House

[LEGISLATIVE ASSEMBLY (STARRED) QUESTION No. 721]

List of names of places which have been visited by the Governor of Andhra during his tours.

East Godavari District :—

1 Kakinada
2 Draksharama
3 Ramachandrapuram
4 Samalkot
5 Peddapuram
6 Rajahmundry
7 Gurukul
8 Torredu
9 Alamuru via Kadiam
10 Mandapeta
11 Valluru
12 Kapileswarapuram
13 Rayavaram
14 Anaparti
15 Bobbarlanka
16 Amalapuram
17 Konaseema
18 Sakhinetipalli

West Godavari District :—

1 Narasapur
2 Ponnapalli
3 Maruteru
4 Penugonda
5 Tanuku
6 Nidadavole
7 Kovvur
8 Vijjeswaram
9 Maddur Lanka
10 Gopannapalem
11 Eluru

Nellore District :—

1 Nellore
2 Shaw Mine
3 Somasila
4 Boggeru
5 Kanigiri
6 Buchireddipalem
7 Kovur
8 Kavali

Guntur District :—

1 Guntur
2 Selapad
3 Sangam Jagarlamudi
4 Narakoduru
5 Budampad

(Guntur Distrsct cont)

6 Srikrishnasramam
7 Pattabhipuram
8 Mangalagiri
9 Duggirala
10 Tenali

Krishna District :—

1 Vijayavada
2 Masulipatnam
3 Gudivada
4 Vuyyur
5 Gunadala

Cuddapah District :—

1 Cuddapah
2 Chennur
3 Bhumyyapalle
4 Anandasram
5 Badripalle
6 Lakshmipeta
7 Alladapalle
8 Vontimetta
9 Matapampalle
10 Rajampet
11 Pullampet
12 Kodur
13 Vempalli
14 Pulivendla
15 Yerraguntla
16 Kamalapuram
17 Badvel
18 Sagileru

Kurnool District :—

1 Nandyal

Visakapatnam District :—

1 Waltair
2 Anakapalle
3 Kanithi
4 Araku Valley
5 Ananthagiri

Srikakulam District :—

1 Bobbili
2 Srikakulam
3 Arasavalli
4 Ramakrishnapuram
5 Amadalavalasa

ABSTRACT

East Godavari	..	.	18
West Godavari	...	...	11
Nellore			8
Guntur		.	10
Krishna	...	...	5
Cuddapah			18
Visakapatnam	...	...	5
Srikakulam	.	...	5
Kurnool		..	1
	Total	..	81

APPENDIX No. II

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

1. STARRRED QUESTION No. 725 (d)

Statement showing figures of khadi production during the period of the functioning of the Simhadripuram and Narasapuram Intensive Khadi Centres as well as at the Erragondapalem Intensive Khadi Centre.

Sl No	Name of the Centre	Khadi produced·		
		Yarn in banks	Cloth in yards	From inception up to the period
1	SIMHADRIPURAM	31,067	4,174	31-12-53.
2	NARASAPURAM	55,762	5,764	30- 9-53.
3	ERRAGONDAPALEM	2,30,006	41,593	31- 1-54.

The figures relating to self-sufficiency Khadi have not been included in the figures given against Erragondapalem Centre. On an average there is a regular production of one lakh of yards per year, of self-sufficiency Khadi, by about 5,000 families in the area.

2. STARRED QUESTION No. 725 (f):

Statement showing particulars of staff employed in the Intensive Khadi Centres.

CENTRES	Centre Khadi Officer (On Rs 125-5-175)	Manager cum Accountant (80-3 95-5-110)	I Grade Assistants (Rs 100/- (Maximum)	Sub Centre Managers (Rs 100/- (Maximum)	II Grade Assistants (Rs 70/- (Maximum)
I TUNI					
Main Centre					
SUB CENTRE:	1		3		2
1 Giduthuru [ta				1	1
2 Bhimavarapuko				1	3
3 K. Mallavaram				1	1
4 Kotauratla				1	2
5 Jalluru				1	1
	1		3	5	10

	Boy Assistants. (Rs. 35/- Fixed)	
I	1	2
	4	1

CENTRES	Centre Khadi Officer	Manager cum Accountant	I Grade Assistants	Sub Centre Manager	II Grade Assistants	Boy Assistants
II Santhanuthalapadu Main Centre	1	1	2		3	2
SUB CENTRES:						
1 Guravareddipalem				1	2	
2 Peddakothapalli				1	2	
3 Mangamuru				1	1	
4 Chilakapadu				1	1	
5 Chimakurthi				1	1	
	1	1	2	5	10	2
III Erragondapalem Main Centre	1	1	1		3	2
SUB CENTRES:						
1 Naidupalem				1	1	
2 Veerabhadrapuram				1	–	
3 Boyalapalle				1	1	
4 Gobbur				1	1	
	1	1	1	4	6	2
IV Koilkuntla Main Centre	1	1	1			2
SUB CENTRES:						
1 Koilkuntla				1	2	
2 Sanganapalli				1	2	
3 Owk				1	2	
4 Sanjamala				1	1	
5 Vuyyalavada				1	1	
	1	1	1	5	8	2
V Simhadripuram Main Centre	* 1				1	1
SUB CENTRE:						
1 Bojjayepalli				1	1	
	1			1	2	1
VI Narsapuram Main Centre	* 1				1	1
SUB CENTRE:						
1 Vankamarri				1	1	
	1			1	2	1

* Since closed from 1-1-1954.

APPENDIX III

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

Vide—LEGISLATIVE ASSEMBLY STARRED QUESTON No. 733]

Particulars regarding Co-operative Land Colonisation Societies in Anantapur and Kurnool districts.

Name of the Society.	*Amount given as free grants and interest-free loans by Government*				*Area assigned.*
	Free grants			*Interest free loans*	
(1)	(2)				(3)
	Rs.			Rs.	A. C.
Doddaghatta Land Colonisation Society for Civilians, Anantapur district.	10,125	0	0	11,535	288·79
Regatipalli Land Colonisation Society for Civilians, Anantapur district.	12,045	0	0	14,600	1,357·65
Ahobilam Land Colonisation Society for Civilians, Kurnool district.	6,917	8	0	10,928	555·34
P. Rudravaram Land Colonisation Society for Ex-Servicemen, Kurnool district.	35,496	0	0	23,400	493·64
	64,583	8	0	60,463	2,695·41

NOTE :— The amounts by way of free grants and interest-free loans to the P. Rudravaram Land Colonisation Society were given by the Post-war Services Reconstruction Fund Committee. The State Government have alse given advances to the extent of Rs. 71,328/- to this Society.

posts, the principle of reservation applies. According to this prin out of every 20 vacancies, 3 are reserved for scheduled caste Scheduled tribes, 5 for backward classes and the remaining thrown open to all classes and castes for being filled by competition, that is, on the basis of merit.

4. Recruitment to All-India Services is made by the U Government in consultation with or on the recommendation o Union Public Service Commission.

5. It will be thus observed that the Andhra Government initiated no new policy and generally speaking we are only fol ing the well-established principles and conventions in vogue i Composite State except that wherever possible preference is b shown to people of Andhra origin and domicile.

T. PRAKASA
Chief Minister.

Sree Rama Press, Madras-21.
7-7-1955